Regd No M 3289   విడిప్రతిక అణా   Regd No N 4

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬   జూన్ ౧౭ వ తేది ౧౯౩౭ గురువారము   అర్ధసం॥ చందా ౩

సంపుటము ౧౨ { తూపుబజారు హైద్రాబాదు - దక్కన్. శా॥ శ ౧౮౫౯ — శ్రీ ఈశ్వర సం॥ జ్యేష్ఠ శు॥ ౯ గురువారము — ౧౨ అమర్దాదు ౧౩౪౬ ఫ } సంచిక ౧౨

మన నవ నిజాం ప్రభుత్వ సహకార శాఖాధికారియగు యస్ ఫజ్లుల్లా గారు శాస్త్రీమందండటను గ్రామోద్ధరణోద్యమమును విరివిగ వ్యాపింపజేయుటకై ఇపుడవలంబించబడుచున్న విధానము చాలదని తలచి, క్రొత్త విధానము ను ఒక ప్రణాళికగ తయారుచేసి ప్రభుత్వమువారికి అంగీకారమునకై పంపినారు ఆ ప్రణాళిక ప్రభుత్వమువారికి అంగీకారమయినట్లుకూడ చెప్పబడు చున్నది ఈ క్రొత్త ప్రణాళికయొక్క మూల సూత్రమును ఫజులుల్లాగారు ఇట్లు నిర్వచించుచున్నారు "గ్రామోద్ధరణోద్యమము (౧) సాధ్య మయినంతవరకు అనధికారులచ్చే సాగించబడనంత వరకు, ౨ ప్రభుత్వశాఖలుచేయు నిర్మాణకార్యములనుఏకముఖమున అదుపులోనుంచుచూన గల సంస్థల నాయకత్వమున సాగించబడనంతవరకు ముందుకు సడువజాలదని ప్రభుత్వమువారు తలచుచున్నారు ఈమూలసూత్రములను దృష్టిలో నుంచుకొని ప్రభుత్వమువారు సహకారశాఖద్వారా పరీక్షచేయించుటకును సంఘముల ద్వారా ఈ ఉద్యమమును నడిపించుటకును తలపెట్టి యున్నారు

ఈమూలసూత్రముల ప్రకారము పనిజరిపించుటకై ఈక్రిందివ్యవస్థను ఫజులుల్లాగారు తమ ప్రణాళికలో సూచించినారు

రాష్ట్రాభివృద్ధి కార్యములకు సంబంధించినశాఖలమంత్రులను శాశ్వతమగుసభ్యులు గలుగు, అదాయశాఖయొక్క మహాధ్యక్షత్వము న కార్యదర్శిత్వమును వహించియుండు అధికారి వాణిజ్యపరిశ్రమల శాఖయొక్క కార్యదర్శి అదాయశాఖకు ఈమధ్య క్రొత్తగా ఏర్పరచబడిన కార్యదర్శి వలుగురు మాశేదారు ల వైద్యపారిశుధ్యముల శాఖయొక్క అధ్యక్షు ల విద్యాశాఖాధ్యక్షుడు వ్యవసాయశాఖాధ్యక్షుడు పశువైద్యశాఖాధ్యక్షుడు ప్రభుత్వ పరిటన శాఖాధ్యక్షుడు విక్రయశాఖాధికారి మార్కెటింగు ఆఫీసరు] కేంద్ర సహకార సంఘసభ్యమున ప్రతినిధి యొకరు— ఈగ్రామం కలిపిన కేంద్రసంఘ మొకటి యుండును—దీని కి సహకారశాఖాముల రిజిస్ట్రారుగారు కార్యదర్శిగా వ్యవహరింతురు

ఈ కేంద్రసంఘము గ్రామములలో జరుగవలసిన గ్రామోద్ధరణ సంబంధమగు కార్యక్రమ కార్యములను నిర్ణయించు-చుండే గలదు. ఈవిషయమై [illegible] జిల్లాల [illegible] తాలూకాల ప్రభు[illegible] కేంద్రసంఘముద్వారా పని [illegible]

నిజాం రాష్ట్రపు క్రొత్త గ్రామోద్ధరణ ప్రణాళిక

ప్రభుత్వమువారు అంగీకరించుట

జిల్లా సంఘము

ఈజిల్లాసంఘమునకు తాలూకాదారు అధ్యక్షుడుగను జిల్లాసహకారశాఖాధికారి అనధికారి కార్యదర్శిగనుఉందురు ప్రభుత్వముయొక్క అభివృద్ధిశాఖలప్రతినిధులుగ ఈక్రిందివారలు జిల్లాసంఘసభ్యులుగ నుందురు

సివిల్ సర్జన్ పోలీసు మొహతమీం శాఖా ముఖ్యం తాలూకాదారు జిల్లా వ్యవసాయాధికారి జిల్లాపశువైద్యశాఖాధికారి జిల్లా పరిశ్రమల శాఖాధికారి జిల్లావిద్యాధికారి సహకారశాఖ సహాయాధికారి లేక సహకార సంఘముల తనిఖీఅధికారి వీరలేగాక వీరికి తోడుగా రెండెండ్లకాలము సభ్యులుగనుండగలందులకై ముగ్గురుసహకారోద్యమ సంబంధముగల అనధికారులు కూడ చేర్చుకొనబడుదురు

తాలూకా సంఘము

ఇక తాలూకాసంఘముల వ్యవస్థ ఈసంఘమునకుతహసీల్దారు గారు అధ్యక్షులుగనుందురు ఇదివరకే చెప్పబడి ప్రభుత్వాధికారివృద్ధిశాఖలకు సంబంధించిన తాలూకా అధికారు లెవరు తాలూకా ప్రధానపట్టణములో నుందురో వారలు సభ్యులుగనుందురు ఈవిధముగ ఏర్పడు సంఘముకలిసిచాలోచించి ఈసంఘమందు ఎంతమంది అధికారసభ్యులున్నారో అంతమంది అనధికారసభ్యులను ఆతాలూకాలో సహకారోద్యమముతో సంబంధముగలవారలమంది గ్రహించి వారితోపాటు సభ్యులనుగ చేర్చుకొనవలెను—ఏతాలూకాలో జిల్లాప్రధానపట్టణముండునో ఆతాలూకాలో గ్రామోద్ధరణోద్యమము ను జిల్లాసంఘమే నడిపించును గనుక ప్రత్యేకముగ తాలూకాసంఘ మేర్పడవలసిన పనిలేదు అట్టి సందర్భములందు జిల్లాసంఘములో ఆ తాలూకాలోనుండు దువ్వంతాలూకాదారు తహసీల్దారుకూడ సభ్యులుగ నుందురు

సంఘముల సమావేశములు, కార్యములు

కేంద్రసంఘము మూడునెలల కొకసారి సమావేశమై సహకారసంఘముల రిజిస్ట్రారుగారు కేంద్రసంఘముల కార్యదర్శిగా జిల్లాలలో జరిగిన గ్రామోద్ధరణ కార్యములను గూర్చి తయారుచేసి సమర్పించు నివేదికను గూర్చి ఆలోచింతురు మరియు జరిగినపనివలన ఫలితములు స్థిరముగ నుండునట్లు చేయుటకును ఈ సంఘములు నిలకడ వ్యాప్తిచేయుటకును ముందు చేయదగినపనులను నిర్ణయింతురు మరియు ఈ సంఘమందు ఏయేశాఖల ప్రతినిధు లుందురో ఆయాశాఖలశాఖకు ఈయుద్యమవిషయమున చేయబడినపనిలో ఎంతెంత జమ కట్టదగి యుండునో పరిశీలించి ఆయాశాఖల జిల్లా తాలూకాలఅధికారులుచేయు పనులను ఏకముఖముగజేసి సరియైనమార్గమున బెట్టుటకు అవసరమగు సలహాలనొసంగు గ్రామోద్ధరణోద్యమ విజయమునకై శక్తికొలది తమక్రింది ఉద్యోగులు పాటుపడునట్లు చేయుటకై ప్రతిప్రభుత్వ శాఖాధికారియు కోరబడును

జిల్లాసంఘము అధమపక్షము ప్రతిమూడునెలలకొకసారి సమావేశమై కేంద్రసంఘము నిర్ణయించిన కార్యక్రమమును నిర్ణయించుకొనబడిన గ్రామములలో తాలూకాసంఘములు చురుకుగా అమలుజరుపుచున్నదిలేనిది గమనించుచుండును తాలూకాసంఘము ప్రతిమూడు నెలలలో జరిగినపనినిగూర్చిన నివేదికను జిల్లాసంఘమునకుపంపును ఇట్లు అన్నితాలూకాలనుండియువచ్చిన నివేదికలనన్నింటిని క్రోడీకరించి ఒకజిల్లానివేదికను తయారుచేసి జిల్లాసంఘము కేంద్రసంఘమునకుపంపును జిల్లాసంఘములో సభ్యులుగనుండుజిల్లాలలోని వివిధ ప్రభుత్వశాఖల అధికారులందరును తాలూకాలలో గ్రామోద్ధరణోద్యమము సాగించబడుచున్న గ్రామములన్నిటిని సంవత్సరమున కొకసారియైనను చూచివచ్చి తమతమశాఖల ప్రధానాధికారులకు తమచేతను తమక్రిందిఉద్యోగులచేతను గ్రామోద్ధరణకై చేయబడిన కార్యములన్నిటిని వివరముగా తెలియజేయు ఒకవార్షికనివేదికనుపంపుటఅవసరము

తాలూకాసంఘము ప్రతి రెండుమాసముల కొకసారి గ్రామోద్ధరణోద్యమము సాగించుటకై నిర్ణయించుకొనబడిన గ్రామములలో సమావేశమై కార్యక్రమము నాలోచించుకొనవలెను జిల్లాసంఘముఅకును తాలూకాసంఘములకును ఈసంబంధములో అవసరమగు నాటిని సహకారశాఖవారేఇత్తురు ఆసహకారశాఖకుసంబంధించినఅధికారులు అనధికార కార్యదర్శులుగ నుందురు మొదటఅంతపెద్దదిగాక అంతచిన్నదియునుగాని సామాన్యమైనపల్లెలో గ్రామోద్ధరణోద్యమపుపనిని ప్రారంభించినచో ఈవిధముగ పనిప్రారంభించుటకు తగినగ్రామము ఏదైయుండవలెనను విషయములో జిల్లాసంఘమువారు తాలూకాసంఘమువారికడకే కదుగా ని అంత్యనిర్ణయము చేసెదరు— అట్టిపల్లె సాధ్య మైనంతవరకు ఈక్రిందచెప్పబడిన అనుకూలములు కలిగియుండవలెను —

గ్రామోద్ధరణోద్యమ ప్రారంభమునకు తగిన కేంద్రములు

౧ గ్రామజనసంఖ్య సాధారణముగా వేయింటికిమించియుండరాదు— లేనిచో పనిమర్పరచగుసు అధికారులకు లొంగియుండదు

౨ గ్రామాధికారులు నమ్మదగిన శీలముగలవారలైయుండవలెను ప్రజలయెడ దయాదాక్షిణ్యములుగలవారలుగ నుండవలెను

3 ఆగ్రామములో ప్రభుత్వపాఠశాలయొకటియుండవలెను—

౪ ఆగ్రామములో చదువుకొనినవారలు ఎక్కువగానుండవలెను—

౫ తహసీలు ప్రధాన కార్యస్థానమునుండి ఆగ్రామమునకు ౧౨ మైళ్ళకంటె తక్కువదూరముండరాదు. ఏలనగ పట్టణమునకు సమీపమునసుండుగ్రామములలో పట్టణనాగరికతవాసనఅంటియుండుటచే పట్టణములవాసన సోకనిదూరగ్రామములలో నుండుజనులకు ఆదర్శముగనుండదగినట్లుగ ఆగ్రామమునుఅను చేయుటకువీలుండదు

౬ తక్కినపరిస్థితులన్నియు సమానములుగనుండునటుచూచుకొని మంచిసహకార పరపతిసంఘముగలిగి రోడ్డుప్రక్కనసుండుగ్రామమును మొదటగ్రహించవలెను

గ్రామ సంఘములు

సాధ్యమైనంతవరకు గ్రామములలో నుండువారలనందరిని గ్రామోద్ధరణోద్యమమందు శ్రద్ధవహించునట్లు ప్రోత్సహించవలెను ఈ గ్రామోద్ధరణకార్యములు వాటిని జరుపుటకై ప్రత్యేకముగ ఏర్పడిన ఒక సహకారసంఘ యాజమాన్యమున జరుగును సంవత్సరమునకు నిర్ణయించబడినన్ని అణాలు చెల్లించువారలు లేదా సంవత్సరములో ఒకటిరెండు రోజులు ధర్మముగా సంఘముకొరకు పనిచేయువారలు ఈ సంఘమునందు సభ్యులుగ నుండగలరు గ్రామములోని ఇండ్లవారలలో నూటికి ౫౦ మంది యైనను సభ్యులుగల సంఘము లక లోకల్పండు నుండి దనసహాయ మీయబడును

గ్రామపటేలు గ్రామజనులకు విశ్వాసముగ అనుకూలుడైనచో ఆసంఘమున కధ్యక్షుడుగ ఏర్పరచబడును సాధారణముగా గ్రామములోనిబడిపంతులు ఆసంఘమునకు కార్యదర్శిగనుండును. సాధ్యమైనచో సహకారశాఖలోని లేదా వ్యవసాయశాఖలోని క్రిందిఉద్యోగి ఎవడేని ఆగ్రామమందుండి తనపనిని చేయునట్లు నియోగించబడును దీనివలన బడిపంతులు తాలూకా సంఘముతో సంబంధము గలిగియుండుటకు అవకాశమేర్పడును మరియు గ్రామజనుల విజ్ఞానవికాసమునకు ప్రోత్సాహము లభించును

గ్రామసంపదను వృద్ధిచేయుట

తాలూకా సంఘము మొదటకనదృష్టివంతయు ఉత్తమ వ్యవసాయపద్ధతులను ఉత్తమపశుపోషణపద్ధతులను ప్రచారము చేసియు గ్రామపరిశ్రమలను గ్రామములలో అప్పుసౌకర్యముల

౧౦ వ పేజి చూడుడు

శ్రీకృష్ణలీలా నాటక ప్రదర్శనము

నాట్యకళోపాసక ఆంధ్రహృదయ నెల్లుట్ల రామకృష్ణారావు

నాడు గురువారము విజయవాడ శ్రీ రాజరాజేశ్వరీ నాట్యమండలివారు కృష్ణలీలానాటకము ప్రదర్శింతురని తెలుపుపత్రికలు ఓరుగల్లు పురవీధిగోడల అలంకరించిరి అందు వసుదేవ పాత్రధారి బళ్లారి గోపాలరావు గారు దేవకి శ్రీమతి ఋష్యేంద్రమణి యశోదా దేవి శ్రీమతి కన్నాంబ మాస్టరు సత్యం కొమరాజు కోటీశ్వరరావు గార్లు కృష్ణునిపాత్రను కంసునిపాత్ర వేమూరి గగ్గయ్యగారు ధరించిరి ఈ పాత్రధారులెవ్వరెల్లు తమ కృత్యంబుల కృతార్థులైరో విచారింతము

వాసుదేవుడు శ్రీమన్నారాయణభక్తుడు డింభాచారవిమూఢుడు ముఖము ప్రేమసంజనిత వికాసమున కొటపట్టు ఇదియె పాత్రసహజప్రీతి గోపాలరావు గారట్టివానికన్నింటికిని బాహ్యరూపమునెవటెంచిరి తనకు బిడ్డనప్పగించు మాతులుని యెడ వినయవిధేయతల గనపరచుటకు మారు భావములు గురించి ప్రేక్షకులవైపు జూచుచు గంభీరోక్తులనుత్తరమిచ్చుట ఈగుణమునకు విరుద్ధము ఈ పాత్రగుణములనుగురించి నాట్యాచార్యప్రముఖులు కొందరు భిన్నాభిప్రాయము లిచ్చినారు నా భావమాత్రము పైవిధముగా హరించినదిదియే -

ఋష్యేంద్రమణి యొక్క తీరియె తనపాత్రయందు ప్రేక్షకులకు కార్యదృష్టిజనింపజేసి, సుఖాభినయోన్నత భావముల గనబఱచిన యుత్తమనటీమణి ఎట్లన జనకుని వీడుకొను సమయమున తనకుంగల పితృప్రేమ యపారమని చూపులజెప్పినది తన్నుం జంపవచ్చు కంసుని ప్రతిమాలుటకై సామాజికుల హృదయముల నాకర్షించి గాఢదృష్టుల తనవంకకిడ్చుకొన్నది-కంసు పాదాహతిని నేలం గూలి యొక్కమ్మడిలేచి ప్రేమైకనిలయమైన తన మోము మహిషాసురమర్దనియగు పార్వతీసతివిధలంచినది అధరము కంపింపచేసినది కనులుఅరుణశోభదాల్చినవి కంసునిచూచుచు జూచినది అప్పుడు నేత్రద్వయమునుండి విస్ఫులింగములు వెలువడినవి తనవాక్యమందు పలుకులందు ముఖమునందు దేవకిసాధ్వీ భావము మట్టుపడకేని ది చెఱసాలయందు దేవదేవుగీర్తించుతఱిరసమపాను అవానందాబ్ధినోలలాడించి భక్తిభావభరితులజేసినది రబ్బరుబొమ్మయేయైనను తన పుత్రుడంగి భావించి వాతనినందుని యిలు చేర్పబోవునపుడు దేవునికివ్వలేకయివ్వలేక తుదకెట్లోయిచ్చి పుత్రునివిడుచు తనకుంగల్గు మాతృప్రేమ అనన్యసామాన్యమని దుఃఖబాష్పబిందువులు పైకులికి వచ్చుదానివలె నటించినది

యశోదాదేవిపాత్రధరించిన శ్రీమతి కన్నాంబను మధ్యమతరగతికిచేర్చిన బాగు గారణమేమన గానమందు ఋష్యేంద్రమణికి దీసిపోకున్నను సమయోచితవటనయందు మాత్ర మామెకు గలనేర్పు యీయమకుండదు యశోదాదేవిపాత్రధరించునెడ యిప్పటితననడకను మర్చుకొనవలెను-ప్రేక్షకునకీమెయందు నమ కార్యదృష్టి జనించుటలేదు ఈయమనడక కనులుసంతసమునకేకాని దుఃఖరసమున కొప్పవని సూచించుచున్నవి గానమనూనము నవీనము ప్రవీణముఅయినననేమి! నాటకమునకుముఖ్యవిషయము గానము కాదు-మానవస్వభావనిరూపణమే నాటకముయొక్క ముఖ్యోద్దేశమని తెలిసినటెంపవలెను

ప్రథమ కృష్ణునిపాత్ర ధరించిన సత్యం మున్ముందొక గొప్పనటుడు కాగలడు ఇతనికిగల ము ఖాభినయనము మెండు

ద్వితీయకృష్ణుడైన కొమరాజు గాయకుడే కాని నటకుడు కాజాలడు

తృతీయకృష్ణుడైన కోటీశ్వరరావుగారు కూడాయందలయే నటకుడగుట కష్టసాధ్యము

కంసునిపాత్ర వేమూరి గగ్గయ్యగారు ధరించిరి అంగసౌష్టవము కంఠనాదము తత్పాత్రకు దగినట్లేయున్నవి అభినయద్వయము వీరియందు సమములు గానితానుధరించుపాత్రలక్షప్రధమాభినయము జాలదు "ధిక్కారమునుసైతు నా "అనుకీర్తన బాగుగానే పాడినారు-గాని గంతులైచి రంగము నుండి తొలంగుటమాత్రము వ్యక్తిభావోన్నతమందు గర్హితమంది అతర్థానమైనది-వీరు క్రూరపాత్రములకుదప్ప యితరములకంతయుదూరులు గావున నాపాత్రలయందే దృష్టిని కేంద్రీకరింపజేసిన బాగు

* * * *

నటనాసామర్థ్యము లభించుట కష్టతమము వస్త్రము బూనికొని రంగస్థానమందు నిల్చినంత మాత్రమున నేర్చిన మాటలువచ్చును! దైవమిచ్చిన కంఠమ్ము పాడవచ్చునుకాని నటనరాదు భాషనేర్చి దానిరసముగ్రహించి తనదివేషముగామి తామనిజముగ నావేషము ధరించెనో యేమనుజూపనివిస్మితనటించినవాడే నాటకపాత్రకు యోగ్యుడను కోలాచలము శ్రీనివాసరావుగారిపలుకులు నృతములా! గ్రంధకర్తకెతటిభావనాశక్తి యుండునో నటునకు దానిని మించియుండవలెనను విశాల సత్యనారాయణ శాస్త్రిగారి యభిప్రాయ మనంగీకారమా?

అగ్నిష్టోమ యజ్ఞము

రెండుపశువులు ప్రాణములు తీయబడబోవుచున్నవి

నెకొండ రైలుస్టేషను సమీపమున కల్లెడ గ్రామమున ఈశ్వరనామసంవత్సర జ్యేష్ఠ శు॥ ౬ సోమవారమునుండి శు॥ ౧౨ ఆదివారమువరకు రాజశ్రీ యఱ్ఱబల్లి వెంకటేశ్వరరావుగారి సహాయమున వేదమూర్తులగు ఆంధ్ర కిష్టయ్యగారు అగ్నిష్టోమయజ్ఞమును చేయుచున్నారని తెలియుచున్నది హవిర్భాగమును స్వీకరించుటకు నిజాంరాష్ట్రవాసులు బంధుమిత్రకళత్ర పరివారసహితముగా ఆహ్వానింపబడినారు అగ్నిహోమీయ పశ్వాలంభనము గూడ శుక్ర శనివారములలో జరుగును సుమారు ౨౫ సంవత్సరముల క్రితము హైద్రాబాదులో ముర్లీధరబాగునందు ఒకయజ్ఞము జరుపబడియుండెను అంతకుపూర్వము ౩౦ సంవత్సరముల క్రిందట వరంగల్లుజిల్లాలోని మడికొండకాపురస్థులగు నొక బ్రాహ్మణుడు ఇట్టి యజ్ఞమునే జరిపియుండెను తిరిగి ఈనాడు యజ్ఞమును జరిపించుటకీర్తి వరంగల్లుజిల్లాలో సుప్రసిద్ధులగు యఱ్ఱబల్లి వెంకటేశ్వరరావుగారి సహాయమునకలుగుచున్నది పిష్ట పశ్వాలంభనముతో యజ్ఞకార్యము పూర్తియగునా లేక పశువధ విచిత్రరూపమునజరుగునా యనుసంశయమున కవకాశముగలుగుచున్నది ఇది ధర్మసందేహము ఇది వేదవిహితమైనకర్మ యాగపశువధ మంత్రపూర్వకముగా విచిత్రమైనపద్ధతిలోజరుపుట వేదోక్తప్రమాణానుకూల్యమని నిరూపించుబాధ్యత యజ్ఞమును జరుపించు కార్యకర్తలపైనగలదు పశువధ వేదవిహితముకాదన్న సిద్ధాంతము ఆర్యసమాజికులది వీరుదీనిని ఋజువుచేయుటకు సర్వదా సిద్ధముగానుందురు కనుక ఈ విషయము పశ్వాలంభనము జరుపుటకుపూర్వము వాదవివాదమును జరుపుట కనుకూలమునుగలిగించి ఇదమిద్ధమని తేల్చుకొనుటయుక్తము హైద్రాబాదు సికింద్రాబాదు బొల్లారంలోని ఆర్యసమాజనాయకులగు శ్రీయుతులు నరేంద్రజీ ఆదిపూడి సోమనాథరావు బాజీకృష్ణారావు గోదబాల్రకిష్టయ్య, శ్యామరావు గార్లుద్వేరపడిపశ్వాలంభనమునకుపూర్వమే కల్లెడగ్రామమునకువెళ్లి వేదప్రమాణమును జనులకుతెలియుటకు తోడ్పడవలెను సత్యాన్వేషణపరులగు శ్రీయుత వెంకటేశ్వరరావుగారు ఉదారస్వభావులు వారుపశుఘాతమువహించక సంస్కారపరాయణులకుగూడ తప్పక తోడ్పడెదరు సామ్యవాదమునకు వేదవిహితమైన నిశ్చితాభిప్రాయమునకు అనుకూలమునుగలిగించుటకు వెనుదీయువారు గారు

జీవరక్షణకొరకు ఎంతోకాలమునుండి విజ్ఞానప్రచారము జేయుచున్న జీవరక్షాజ్ఞాన ప్రచారకమండలివారు ఇట్టిసుసమయమును బోనీయక కల్లెడగ్రామములో ప్రచారముచేయుటకు నెం టనేయలుదేరవలసియున్నది ఆమండలిలో మహోత్సాహముతో పనిచేయుచున్న కంఠంపాటి సత్యనారాయణగారికి, భజనమండలివారికి ప్రబోధకార్యమునకై ఇదిమంచి యవకాశము

జంతుహింసా నిరోధకసంఘము పశుచికిత్సాశాఖయొక్క పర్యవేక్షణ క్రింద పనిచేయుచున్నది యజ్ఞవిషయమున మంత్రపూర్వకముగా జరుపబడు చిత్రవధయందు తప్పక జంతుహింసజరుగును ఇయ్యదిసంఘముయొక్క మూలతత్వమునకు భిన్నమైనది ఈవిషయములో ఇటాక గుర్రములను ఎండ్లఎడ్లను సైకిళ్ల తలక్రింద వేలాడగట్టు కోళ్లను హింసించుటతగనిపనియని ప్రబోధించుచు శాసనవిరుద్ధమని న్యాయస్థానమునకు నేరములను జేర్చి శిక్షవిప్పించు గయాప్రసాదుగారు యాగపశుహింసను అరికట్టుటకు తమయావచ్ఛక్తిని జంతుహింసా నిరోధకసంఘబలమును వినియోగించవలెను ఈ సంఘమునకు క్రొస్టనుసతి కార్యదర్శినిగానుండెను ఇప్పుడు టాకురుసతీమణి యధ్యక్ష్యమున నీసంఘము పనిచేయుచున్నది

కాచిగూడెను మహారాజాగంజు, లాలదర్వాజ మున్నగు ప్రాంతములలో "అహింసాపరమోధర్మః" యను వేదవాక్యము ననుసరించుయువకులెందరోగలరు వీరందరును జట్లుజట్లుగా బయలుదేరి కల్లెడలోజరుగు కార్యమున నెంతయో ప్రబోధను గలిగించసమర్థులు శ్రీయుతులు కృష్ణస్వామి ముదిరాజ భోజంనరసింహులు ఈడిపయ్య హకీం శంకరగంగయ్య వెంకటస్వామిఆర్య బి రంగయ్య చంద్రపాలుమున్నగువారలు తమతమప్రాంతములలోని యువకులను కల్లెడయజ్ఞముయొక్క కుహారస్తునెలిపి హవిర్భాగమందు పాల్గొనుటయో లేక పశువధ నాపుటకు ప్రయత్నించుటయో జరుగునట్లు చేయవలెను

జీవహింస బౌద్ధజైన మతసిద్ధాంతములకవ్యతిరేకము బౌద్ధమత సామ్యవాదమును ఈ రాష్ట్రమున గత ౨౫సంవత్సరములనుండి జయంత్యుత్సవమును జరుపుచు "జీవముగానుంచిన శివశ్రేష్ఠి భాగ్యరెడ్డివర్మ గారు ఈసమయమున తమకర్తవ్యమును నిర్ణయించుకొనవలెను మహాత్ముడు దండిప్రయాణమును సాగించినట్లు కల్లెడప్రయాణమును తమ నాయకత్వమున శ్రీ భాగ్యరెడ్డిగారు సాగించిన చరిత్రాత్మకముగ నుండగలదు హరిజనులలో [ఖదీం-హిందువులు] వందలకొలదియువకులు పవిత్రమైన శాకాహారజీవనమును నడుపువారుగలరు అహింసాపరమోధర్మః యనుసూత్రము ననుసరించి జీవహింసమానుకొనిన హరిజనులు యజ్ఞ సమయమున జరుగు చిత్రవధనుమాన్పుటకు బూనుకొనినచో బ్రాహ్మణాధిక్యతను కార్యరూపమున తిరస్కరించినవారగుదురు శ్రీభాగ్యరెడ్డిగారు బౌద్ధజైనమతసిద్ధాంతములను శిరసావహించినవారేగాక వీరికి జీవరక్షాజ్ఞానప్రచారకమండలి జంతుహింసా నిరోధకసంఘములతో నుండినపూర్వసంబంధము వీరినీకార్యమునకై ప్రేరేపించగలదు ఈరెండింటికిని వీరే మూలపురుషులని జెప్పిన అతిశయోక్తిగాదు హవిర్భాగములరుచిని బ్రాహ్మణ ప్రభువులకు తిరిగి గలిగించెదరో మాన్పించెదరో జూడవలసియున్నది సికింద్రాబాదులో జాతరసందర్భమున పశుహింసనుమాన్పి సాత్వికపూజాపద్ధతిని ప్రవేశపెట్టుటయందు ఎన్నియోసంవత్సరములనుండి జయప్రదముగా ప్రచారమును శ్రీయుత శ్యామరావుగారి నాయకత్వమున కొనసాగించుచున్నయువకులు ఈసుసమయమును బోనాడక నియమగూఢదు వేయేల అహింసాతత్వము నందభిమానముగల సంఘములు వ్యక్తులు ఈసందర్భమున మౌనభావమువహించక జనసామాన్యమునందు సత్యప్రచారమును జేయుటకు బూనుకొనవలెను వృద్ధులు యువకులు, స్త్రీలు పురుషులు అందరు అగ్నిష్టోమయజ్ఞ సమాప్త్యనంతరము అంగీకరించి కల్లెడ పశువధ అహింసను పవిత్రవంతముగను చరిత్రాత్మకముగను చేయుదురుగాకయని అశించుచున్నాము.

—ధర్మవర్మ

తెలంగాణా వార్తలు

రైలు పట్టాలనుండి తొలగుట

కరీంనగరం తాలూకా కాలనూరు

[శ్వ. వి]

కరీంనగరము ౮—౬—౩౭ ఖ—మ్మకలాకొ ల్లినుండి ఇంతవరకు వర్షములు కురియ లేదు. ప్రారంభించినది వా ని స్పష్టముగాచూచుచున్నాము. అప్పటప్పట వర్షముపడుచున్నందేకాని బాలుగుచినకులపడి అగిపోవుచున్నది. పశువుల పోషణపూర్తి కానిచ్చిన ది. రైతులనీటి కొఱకు ఎదురుచూచున్నారు. ముందేమిజరుగునున్నదో? ఇది రైతులపాలిట ప్రారంభ దుస్థితి, ఇప్పుడే కూడవలెను.

బాలికను లేవనెత్తుకపోవుట

కరీంనగరంజిల్లా పొట్టాల గ్రామం సుల్తాను బాదు తాలూకాకు చెందినది. ఈగ్రామమున తొమ్మిదిసంవత్సరముల బాలికయొకయాము బాలికను ఎత్తుకొనుపోయిరను సంపాదించి అనుకను (వేడుపేటజాగీరు కాపురస్తుడు. ప్రస్తుతము బాలికతండ్రి) ఎందరెనయుమును మిట్టను ఎత్తుకపోయిన మాయమిచ్చిపండ్లిచ్చిందేదని తోట కైతను కానిపోయి అనుకుంటున్నెండలో అడవి చూపుచుగొనిపోవుచు తిండిలేక పిల్లచులకులమాడుచుండ కరీంనగరంచే పోలీసువారికు నప్పయమునకు పిల్లను గొనిపోయి కపిల్లవాడెంటబడిన చ్చినది తల్లిదండ్రులవిచారములోనుండుట నే మగొంపోయిన నేను నడచుకొనునని మా కప్పగిం చుచున్నా”వనిచెప్పిరి. ఎల్లను పోలీసువారు స్వగతము చేసినట విషయము తెల్లున్నను మఖ్యము పిల్లపోలీసులకు దిక్కుపది తల్లిదండ్రులకు తెలిపి తీసుకొనిరిచెప్పిరి కేయ స్వాధీనమున్న పిల్లను రక్షక శాఖవారు బ్రాహ్మణహోటలులో మంచిసదుపాయము ... గౌరవిప్లవ్యాసనీయులయ్యిరి పిల్లవాడులో ౩౪౦ మందికి పైగా పోదాకై పడలిరి వెలిగ్రామములు, పోలీసులకు కొలువారికి తెలుపుట, [—౦] కచ్చితముగ మాపడుమూలల పరిగెత్తించుటయైనది ఇప్పుడుకొద్దిగా అజకిజాంతించినది పిల్ల [తులిజాబాయి] తొమ్మిదిసంవత్సరముల ప్రాయము నకుచేక్కనిఆంధ్రపరిచయము భారతభాగవతము అలవర్జనములభించినది ఉద్యాగ్రాయము చదవకుచెక్కగా నేర్చినది తల్లిదండ్రులదుఃఖముపారము నేడేపిల్ల తల్లిదండ్రులకడచేర్చుటకురక్షకశాఖవారుబయలుదేరి నడచివచ్చిన త్రోవనుండే కేసువిచారణచేయుచు పోవుచున్నారనియు ఎద్దులబండి ప్రయాణమనియు, నేరస్థుడు కూడా వారివెంటనుండునవియువింటిమి

రైలు పట్టాలు తొలగుట

నేడు ౧౭జూన్ [౬—౬—౩౭] ఆదివారము పెద్దపల్లిలో తెలియవచ్చిన అంశము రైలుప్యాసింజరు డోర్న కల్లుసమీపంలో [బెజవాడ హైదరాబాద్ లైన్] ఇనుపదారినుండిఅన గా పట్టాలనుండి తొలగిపోయినట్లు తెలియవచ్చినది దీనవలనైన అపాయనష్టము లేమో, వివులముగా తెలియలేదు—కాని పెద్దపల్లికి ౬గంటలకువచ్చేడిబండి రాలేదు ఇంకను ౫గంటలు వ్యవధిఅనగా ౫గంటలకువచ్చుటకుబదులు పగలు ౧౨ంటిగంటకు పెద్దపల్లి చేరునని కూడా తెలియవచ్చినది

జాగీరులో రు. ౩౫౦౦ లు మాఫీ

మెదకతాలూకా వరణలోచేరిన భూంపల్లిఅను జాగీరుగ్రామములోని పైరులు వడగండ్ల వానచే నాశనమైపోయినందున ఈగ్రామపుజాగీరుదారుయగు ఖాజీమీర్ అనూరలీగారు రు ౩౫౦౦ లనుమాఫీయిచ్చిరి

వరంగల్లుజిల్లాయందు హారిజన విద్యార్థి వసతిగృహమునకు విరాళములు

మ ... కొండ ౧౩—౬—౧౯౩౭
వెంకటరెడ్డిగారు రు ౧, ... కోటేశ్వరరావుగారువకీలుహనుమకొండ రు౧౦ రామ్నారంగారావుగారు రు౩, హరిసీతారామశాస్త్రిగారు ఎగ్రుహాలెము రు౨(కల్దారు, మాడపాటి హ మంతరావుగారు ఎగ్రుహాలెము రు౫(కల్దారు) పురుషోత్తమరావుగారువకీలు మధిర రు౫, వి హెచ్ వెంకటకిష్టయ్యగారువకీలు మధిర రు౫, మిర్యాల నారాయణగుప్తగారు రు౨(కల్దారు), కే రామయ్యగారు (కుక్కపురము)రు౧౦, కేశవరావుగారు రు౨ పుల్లయ్యగారు రు౧, లోకనాథ మొదలియారుగారు రు౧, ఒకహారిజనాభిమానిగారు రు౧, రాంచంద్రరావుగారు రు ౨

మొత్తము	హాలీ రు	౪౧—౦—౦
,,	కల్దారు రు	౯—౦—౦

ఈవిరాళములనొసంగినవారికిని, ప్రోగుగావించుటయందు సహాయముగావించిన శ్రీయుత మాడపాటిరాంచంద్రరావుగారికి,నాహృదయపూర్వకమైనకృతజ్ఞత

ఇట్లు
రావి నారాయణరెడ్డి
అధ్యక్షుడు

౫౬ ఏండ్ల వరుడు ౧౦ ఏండ్ల వధూవ

(విలేఖరి)

వరుడు ౫౬ సంవత్సరముల రసింగంగారికిని వధువు౧౦సం గ్రామంపిల్లకును ఈశ్వరజాబాలిగం౦లు [౪—౬—౩౭] గేశ్వరస్వామిగుడి(వరంగల్ కరినది అకొరపురసింగం సం॥ ప్రాయముగల ప్రథమ తండ్రిగారగు చెన్నయ్యగారి పిల్లను మడికొండగ్రామ కొన్నారు—

హారిజనులకొంప

సూర్యాపేట

ఎండవేడి
మృగశిర ప్రవేశం మాత్రముతగ్గలేదు

సప్తాహము

ఈనెల మూడవతేదినుండి మునగాల శ్రీ కరిగిరి శీతారామచంద్రరావుగృహమందు పురి పురుషోత్తముగారు సప్తాహము చేసిరి

హారిజనులగృహములు పరశురామప్రీతియగుట

ఇచ్చటికి సుమారు ఏడుమైళ్ళదూరమునను న్న అనంతవరమనుగ్రామములో పాలుగురోజుల క్రిందట సుమారు యేబదియిండ్లు హారిజనుల వి పరశురామప్రీతిఅయినవి సూర్యాపేటలో ఉదారుల వా రికిసహాయము చేయుటధర్మము

గృహోమీపై గృహ [illegible] యత్నములు

[illegible]

వైశ్యవివాహోత్సాహము

[స్వవి]

భువనగిరి

ఈశ్వర సం॥ వైశాఖ ॥ ౧౩ ఆదివారము ఉదయము 7౦ గం లకు భువనగిరిలో శ్రీ లక్ష్మీ నారాయణదేవాలయమున [illegible] కొమిరిశెట్టి [illegible] గారి [illegible] రామచంద్రగుప్తగారు వయస్సు [illegible] గారి సహోదరి [illegible] నర్సమ్మ, వయస్సు [illegible] ఈవివాహమునకు [illegible] వైశ్యులేకాక [illegible] సికింద్రాబాదునుండి [illegible] స్థానిక పురోహితుడు [illegible] సికింద్రాబాదునుండి [illegible] ఈవివాహము [illegible] పెద్దమనుష్యులు తప్ప [illegible] తెలియుచున్నది. [illegible]

[illegible]

ఇట్టి [illegible] మహారాజరాజశ్రీ [illegible] [illegible]

పాల్వంచ రాజాగారి [illegible]

(విలేఖ), అశ్వారావుపేట [illegible] పాల్వంచ [illegible] అశ్వారావుపేటకు [illegible] ఈగ్రామము [illegible]



"జూబిలీహిల్" పాలకసంఘము

హైదరాబాదు [illegible] — [హైదరాబాదు] [illegible] జూబిలీహిల్ [illegible] ప్రత్యేకముగ పాలకసంఘ మేర్పరు [illegible] —

[illegible] జూబిలీహిల్ [illegible] సంఘమును స్థాపించినది — ఈసంఘము [illegible] హైదరాబాదు పురపాలకసంఘ [illegible] పన్నులు విధించుట మొదలగు కార్యములు చేయవచ్చును ఈప్రాంతమునకు అవసరములగు అన్ని సౌకర్యములు [illegible] ఈ సంఘమువారికి [illegible] పన్నులు విధించుటయందు హైదరాబాదు పురపాలక సంఘమువారికున్న అధికారములన్నియు [illegible]

నిర్మాణములు, పునరుద్ధరణ హెచ్చింపు మొదలగునవి చేయుటకు అనుమతిచ్చుటకు "బిల్డింగ్ కమిటీ" యొకటి ఏర్పడును. ఈకమిటీలో [illegible] ఖాన్ [illegible] చెందిన ఉద్యోగులు [illegible] కమిటీవారి అంగీకారములు జూబిలీహిల్ మునిసిపాలిటీవారు ఆమోదించెదరు —

జూబిలీహిల్ పై సర్కారువారికి అన్నివిధములగు తమ స్వతంత్రహక్కుల ఉపయోగించుకొందురు — ఇండ్లు కట్టబడు భూముల పై భూమ్యాదాయశాఖ చట్టము ననుసరించి [illegible] తెరభూమి [illegible] తీసికొనబడును ఈవిషయములో జూబిలీహిల్ మునిసిపాలిటీవారి [illegible] ఈ [illegible] భూమ్యాదాయపన్ను [illegible] జమాచేయబడును — భూమ్యాదాయశాఖ వ్యవసాయశాఖ పోలీసుశాఖ మొదలగువాని [illegible] యథాప్రకారముగా నుండును —

షెడ్యూలు లేసములలో చేరుటకు హైద్రాబాదు కోరు సౌకర్యము

హైదరాబాదు సంస్థానప్రభుత్వము షెడ్యూలులో [illegible] హైదరాబాదు సంస్థానములో [illegible] "సల్తనతే ఆసఫియా" [illegible] వార్తలో నున్నది —

హిందూబాలికా వసతిగృహ స్థాపన

సుల్తానుబజారు [illegible]

[illegible] బాలికల ఉన్నతపాఠశాలకు ఎదుట నే హిందూబాలికా వసతిగృహము నేడు స్థాపింపబడినది — బాలికలకు [illegible] కోరుచున్నారు —

న సుందరమ్మ

[illegible] వరలక్ష్మమ్మ

వ్యవస్థాపకురాండ్రు —

భృతులు

[illegible] వృద్ధుడు [illegible] అనుమతిని [illegible] అంగీకరించిరి —

[illegible] ఆయనకు [illegible] ఇచ్చుటకు [illegible]

స్వాతంత్ర్యము పొందుటకు



ఉద్యోగపు దాస్యమునుండియు, నిరుద్యోగపు విచారమునుండియు, స్వతంత్రత పొందుటకు

స్టార్ ఏజన్సీ తీసికొనుడు

1 జీతము లేక మంచికమీషను	4 శాశ్వతోద్యోగము
2 పరంపర వేతనము	5 అందరికి ఉపయోగపడు పద్ధతులు
3 ప్రావిడెంటుఫండులాభములు	6 మీ జయమునకు కావలసిన అవసరము

మీ విజయము స్థిరము

విలక్షణ—మా పట్టాలు రద్దుకానేరవు

అశక్తత లాభములు ప్రతి పట్టాకునుగలవు.

స్వల్పసొమ్ము హెచ్చుగ చెల్లించిన, ఆకస్మికప్రమాదముల వలన లాభములుగలవు.

మానిశ్చలత్వము నిస్సందేహము.

పాలిసీలుహాలీనా నామములో నివ్వబడును.

వివరములకు వ్రాయుడు —

ది స్టార్ ఆఫ్ ఇండియా ఏ.ఓ జి.

అష్యూరెన్సుకంపెనీ, లిమిటెడ్

(మదరాసు)

ప్రొవిన్షియల్ ఆర్గనైజర్ నిజాంరాష్ట్రమునకు

బ్రాంచి: హనుమకొండ

స్థాపించబడిన "సంఘోయి" స్థాపితము [illegible]

జీ. రఘునాథ్‌మల్, బ్యాంకర్

బ్రాంచీలు — హెడ్ ఆఫీసు చాదర్ ఘాటు టెలిఫోన్ నెం [illegible]

పత్తర్ ఘట్టి „ „ [illegible]

సికింద్రాబాదు „ „ [illegible]

ఏజంట్లు. — మెసర్స్ — థామస్‌కుక్ అండ్ సన్సు ఇన్కార్పొరేటెడ్.

అమెరికన్ యక్స్‌ప్రెస్ కంపెనీలకు కరస్పాండెంట్సు, ఏజంట్లు.

ఏజన్సీలు: — లండన్, న్యూయార్కు, బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ, ఆగ్రా, లక్నో, అలీఘడ్, అలహాబాదు, కాన్పూరు, కరాచి, సూరత్, పూనా, అహమదాబాదు బనారస్, బెంగుళూరు మొదలగునవి

ఓడదారి: — ప్రపంచమున ప్రతిచోట సముద్రసంచారమునకై "స్థలము బుక్" చేయబడును ఇందుకు టికెటు మొదలగునవి [illegible] ఇక్కడినుంచి [illegible] బడును.

తాంతావిమాన సర్వీస్. — యూరప్ హిందూస్థానం పంజాబ్ [illegible] టికెటు పార్సిల్ మొదలగువాటికిక్కడ వ్యవస్థ చేయబడును.

ప్రామిసరినోట్లు. — బ్రిటిషు గవర్నమెంటు సెక్యూరిటీలు [illegible] గవర్నమెంటు, నిజాం గవర్నమెంటు యొక్క ప్రామిసరినోట్లు క్రయవిక్రయములు చేయబడును.

[illegible] యొక్క మారకం, మరియు అన్నివిధములగు బ్యాంకుల యొక్క పనిపాటులయందు లాభకరమైన సలహా [illegible] బడును.

బంగారునగలు [illegible] గిర్వీయుంచబడును వివరములు [illegible]

[illegible] సేఠ్ [illegible] [illegible]

జాం రాష్ట్ర ప్రథమ మహారాష్ట్ర మహాసభ

—

తీర్మానము

గతసంచికలో నిజాంరాష్ట్ర ప్రథమ మహారాష్ట్రసభలో అధ్యక్షోపన్యాసమును ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసమును ప్రకటించియుంటిమి-ఆమహాసభ తేం వ్రత రెండురోజులు జరిగినది. ఆరెండురోజులలోను ఆమోదించబడిన తీర్మానములనుగూర్చి ఇపుడు వ్రాయుచున్నది-

ప్రభు భక్తి ప్రకటన

మహాసభవారుమొదట మహా ఘనతవహించిన నిజాంప్రభువుగారియెడ భక్తి విశ్వాసములను ప్రకటించి, వారికిని ఘనతవహించిన బిరారుప్రిన్సుసను-వారసతికని, హా వాహార్ కల్నల్ ప్రిన్సు ముకరంజా బహదరుగారికిని ఆయురారోగ్యైశ్వర్యములప్రసాదించుటకై భగవంతుని ప్రార్థించుతీర్మానము చేయబడెను-

విషాద ప్రకటన

తర్వాత మహారాష్ట్రమహాసభయొక్క స్థాపకులును, హైదరాబాదులో సుప్రసిద్ధప్రజానాయకులునుఅగు వామన్ నాయకుగారి మరణము పట్ల విషాదముసుప్రకటించుచు నొకతీర్మానము ఆమోదింపబడెను.

భాషా సమస్య

అంతట మరట్వాడీలోపరిపాలనమునుమహారాష్ట్రభాషలోజరిపినఅక్కడిప్రజలకు ఎక్కువ సౌకర్యముండునని ఒకతీర్మానము చేయబడెను.

విద్యా సౌకర్యములు

విద్యాసౌకర్యముల విషయములో ఆమోదించబడినతీర్మానములు నిర్బంధోచిత ప్రాథమిక విద్యావిధానమును ప్రవేశపెట్టజేయుటకై వామన్నాయకుగారు శాసనసభలో ఆమోదించజేయ దలచినచిత్తుశాసనమునకు ప్రభుత్వమువారుఅం

౬ వ పేజి చూడుడు



గోలకొండపత్రిక

ఈశ్వరనామ సం|| ర జ్యేష్ఠశు||

గురువారము

ప్రథమ మహారాష్ట్ర మహాసభ

నిజాంరాష్ట్ర ప్రథమ మహారాష్ట్ర మహాసభ వర్తూరులో జయప్రదముగా ముగిసినందుకు సంతోషించుచున్నాము. మహాసభకు అధ్యక్షులైన శ్రీయుత గోవిందరావు నానల్ గారు చాల శాంత స్వభావులును, మంచి భావ నిగ్రహశక్తి గలవారై ఉద్రేకములకు లొంగనివారును, ఉదారులును, సంస్కరణప్రియులునునై ప్రభుత్వము వారికి ఇష్టులగుటచే మన రాష్ట్రమందు ఇపుడే ప్రారంభింపబడిన మహారాష్ట్రోద్యమము ఒడిదుడుకులులేక నిరంతరాభివృద్ధి గాంచగలదని నమ్మవచ్చును, కాని ఆ అధ్యక్షులవారికి మహారాష్ట్రులందరును సంపూర్ణ సహకారము చేయవలెను.

ఈ మహాసభకు శ్రీయుత రామచంద్ర నాయకుగారు ప్రారంభోత్సవముజరుపుచు, ఏఉద్యమములో గాని ప్రారంభకర్తలకు మన రాష్ట్ర ప్రత్యేక పరిస్థితులనుబట్టి ఒసగదగిన సలహాలనిచ్చిరి. రామచంద్రనాయకుగారు చాల దూరదృష్టితో మనరాష్ట్రమందు ఇంతవరకుసాగిన ప్రజాహితోద్యమముల విజయాపజయ సూత్రములను పరిశీలించినవారగుటచేతనే, నాటికి ఆంధ్రోద్యమము యొక్క విధానము చాల నచ్చినది కనుక వారు మహారాష్ట్రులకు ఆంధ్రోద్యమ విధానమును గమనించి నడచుటకు సలహాలనొసంగిరి. నాయకుగారు కాలక్రమమున ఆంధ్రమహారాష్ట్ర కన్నడోద్యమములు ఒకదానికొకటి దూరముగను విరోధముగను నడచు పరిస్థితుల కవకాశములేకుండ, వాటిసమ్మేళనమును మహారాష్ట్రులకు ఆదర్శముగ నుంచినారు. మేము ఇదివరకు ఒకసారిచెప్పినట్లు ఇట్టి ఆదర్శము మన ఆంధ్రులకును ఆదరణీయమైనదని ఆంధ్రులు మరవకుందురు గాక!

మహాసభలో గావించబడిన తీర్మానములలో అనేకముల స్వభావమే ఈ ఆదర్శముయొక్క అవసరమును సమర్థించుటకు తోడ్పడుచున్నది. ఈతీర్మానములయందు చాల ఎక్కువప్రాధాన్యము వహించినది విద్యా విషయమున భాషాసమస్య. ఈసమస్యయేమట ఆంధ్రులు, మహారాష్ట్రులును, కన్నడులును అందరును ఒకటే. వీరలెవరికిగాని తమతమ మాతృభాషలలో సెకండరీవిద్య అంతమువరకైనను విద్య నేర్చుకొని రాష్ట్రమందు ఖాస్గీఉద్యోగములకే గాక ప్రభుత్వోద్యోగములకు గూడ అర్హతపొందు అవకాశములు లేకుండుటవల్ల వారల అభివృద్ధి మెడకు బ్రహ్మాండమైన బండ కొయ్యకట్టినట్లు వారందరును తలచుచున్నారు. వీరలెవరికిని ఉర్దూ నేర్చుకొననే నేర్చుకొనకూడదను అభిప్రాయము లేదనియే తలంచెదము. ప్రత్యేకముగ ప్రభుత్వోద్యోగములకును, ఇంకను ఉర్దూ నిష్కర్షగ అవసరమైన ఇతరోద్యోగములకును పోదలచువారలు ఉర్దూ నేర్చుకొనుటకు వారలెవరును వినుగుకొనువారుకారు. కాని జనసామాన్యమంతయు చదువునేర్చుకొనవలసినచో ఒక్క ఉర్దూభాషనేగాక ఇతర విషయములను గూడ ఉర్దూలోనే నేర్చుకొనితీరవలసిన నిర్బంధమును భరించుట అట్టిది కాదు. ఈ అభిప్రాయము సమానముగ గలవారలందరును దానినిఏకముఖముగ చెప్పునపుడు, దానికి బలము ఎక్కువగదా! ఇట్లే విద్యాసమస్యలలో ఖాస్గీపాఠశాలలసమస్యమున్నగునవి ఆంధ్రమహారాష్ట్రకన్నడులకందరికినిసమానములే.

ఈ విద్యావిషయసమస్యలలో ఏకముఖమైన అభిప్రాయమును చెప్పుటకిపుడు ప్రజాపక్ష విద్యామహాసభ యున్నను, సామాన్యముగ ఈమూడు భాషలవారలలోని రైతులకును సమానములైన వ్యవసాయ, పరిశ్రమాది సంబంధములగుసమస్యలెన్ని యేనికలవు. మహారాష్ట్ర మహాసభయందు విద్యా సమస్య తరువాత ప్రాముఖ్యత వహించినది రైతుసమస్యలే. ఇందనేకములు ఆంధ్ర మహాసభలలోగూడ చర్చకు వచ్చియున్నట్టివే; పరిష్కారములును ఒకటే. రైతు సమస్యలతర్వాత నిరుద్యోగ సమస్యను గూర్చికూడ మహాసభవారు శ్రద్ధవహించుట. చాల సంతోషకరమయిన విషయము. వారు సూచించిన పరిష్కారము ఆదరణీయమైయున్నది.

పరీక్షా ఫలితములు

నిజాం కాలేజ్ బి. ఎ, ఆనర్సు

హెచ్. జి. గుల్బర్టు, సయ్యదుమునీరొద్దీన్ ఖాన్, మిస్. యస్. ముక్తాబాయి.(మతికురాలైనది.) ఏ.ఎమ్. సయ్యదు సలాఉద్దీన్, కే. దేశరాజ. బి.లక్ష్మీనారాయణ, పి.పి.ఖేడ్కర్, ఆర్. కృష్ణమూర్తి. ఈసంవత్సరము ఈపరీక్షలో ప్యాసైన ఎనమండుగురిలో ఆరుగురు ఉత్తీర్ణులైరి.

మ.ఘ.వ: నిజాంప్రభువుగారు

మ.ఘ.వ. నిజాంప్రభువుగారు గత ఆదివారము (౬ అర్దిబెహష్తు ౧౩౪౬ ఫ.) నాడు పత్తర్ గట్టిలో హజరత్ ఖైరుద్దీన్ గారి దర్శనమును సదర్శించిరి. అప్పుడచ్చట ఉలేమాలు మున్నగు పెద్దలు పలువురుండిరి. మౌల్వీ ఖైరుద్దీన్ సాహెబ్ గారు ప్రవచనము చేసి, ఖురానుగ్రంథముయొక్క ప్రాత్రపతినొకదానిని మ.ఘ.వ. నిజాంప్రభువుగారికి సమర్పించుకొనిరి. దానిని ప్రభువుగారు మహాప్రసాదమని అందుకొనిరి. సుమారు ౧౧ గం. ౪౦ ని.లకు లేచిపోయిరి.

నిజామాబాదుజిల్లా మెదకుసూబాకు చేర్చుట

నిజామాబాదు జిల్లాలో కొంతఅభివృద్ధి అవసరమగుటచేత నిజామాబాదుజిల్లాను మెదకుసూబానుండివిడదీసి తాత్కాలికముగ వరంగల్లుసూబాయందు చేర్చబడెను. ఇప్పుడు అట్టిసౌకర్యములుకొన్ని పూర్తియగుటచే రైతులసౌకర్యార్థమై ఫర్మానుప్రకారము నిజామాబాదుజిల్లాను ఇదివరకువలెనే వరంగల్లుసూబానుండి విడదీసి మెదకుసూబాయందు చేర్చబడినది. ఇక మీదట మెదకుసూబాలో, మెదక, మహబూబునగరము, నల్లగొండ, నిజామాబాదు, బాగాతుజిల్లాలును, వరంగల్లుసూబాలో వరంగల్లు, కరీంనగరము, ఆదిలాబాదుజిల్లాలును చేరియుండును. ఈపద్ధతి ౧౩౪౭ ఫసలి అమర్దాదు మొదటితేదినుండి అమలుజరుగును.

చాదర్ఘాట్ ప్రభుత్వపాఠశాల

చాదర్ఘాట్ ప్రభుత్వపాఠశాలలో విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవము గతగురువారము (౫ అర్దిబెహష్తు ౧౩౪౬ ఫ.) నాడు సాయంకాలము ౫౹ గంటలకు జరిగెను. మహమ్మద్ హాషీజిల్లా [ప్రిన్సిపాలు] గారు అధ్యక్షతవహించి, ఇంగ్లీషులెక్కలు మున్నగువాటిలో అందరికంటె ఎక్కువమార్కులు వచ్చినవిద్యార్థులకు బహుమతులను పంచిపెట్టిరి. ౬వ ఫారములో అందరికంటె ఎక్కువమార్కులు వచ్చిన విద్యార్థికియాబదుసాక్రాస్ మెడల్ కూడ ఇవ్వబడెను. పతకములు, కప్పులు, పుస్తకములు అన్నియుకలిసి ౧౫౦ బహుమతులుండెను. వాటిమొత్తమువిలువ రూ ౫౦౦ లుండవచ్చును. ప్రిన్సిపాలు గారు అఖరున బహుమతులనుపొందిన విద్యార్థులను అభినందించి. తక్కినవిద్యార్థులనువారల ననుకరించుటకు ప్రబోధించిరి

మహాఘనతవహించిన నిజాంప్రభువు గారికి మూడు ఛీయర్లఘోషలతో కార్యక్రమము ముగిసెను.

—బులెటిన్

ప్రత్యేకపు అలవెన్సు

మొహతెమీం దాఖుల్లర్జ్ గార్డియను మౌల్వీషేఖు అహమదు గారికి, వారుపొందుచున్న వేతనముగాక రు-౧౦౦లు పర్సనల్ అలవెన్సు ఇచ్చుటకు ప్రభువుగారుఆజ్ఞాపించిరి.

వైశ్యస్త్రీ, పునర్వివాహము

వైశ్యసేవాసమితి, [శికిందాబాదు]

వారియాజమాన్యమున ది ౧౨జూను ౧౯౩౭ సం||రోజున సాయంత్రము ౬-౩౦ గం||లకు ఒన్ సిలాలుపేటలో రా||శింగారపుదామోదరం గుప్తగారి గృహమునందు హైదరాబాద్, యాకత్ పురానివాసులగు, రాజశ్రీ కూకుట్లబుచ్చయ్యగారికొమారుడు, రా|| కూకట్లరాజయ్యగారికిని, హైదరాబాద్ సమీపంలోయున్న యిబ్రహీంపట్నంనివాసులగు, ఆవతోటవరసయ్యగారపుత్రికయగు, శ్రీమతి వీరమ్మకును, వివాహము అతివైభవముగాజరిగినది. యథాప్రకారముగా వైశ్యసంఘోన్నతిగురించి పెద్దలు ఉపన్యసించిరి.

ఈవివాహమునకు పురప్రముఖులు, హైదరాబాద్ప్రముఖులు పెక్కురువచ్చి పాల్గొని, భోజనాదులస్వీకరించి, వధూవరుల నాశీర్వదించిరి. సుమారు రాత్రి ౧౧గంటలకు వివాహకార్యము అంతయుముగిసెను. ఇట్టివివాహమునకు పురప్రముఖులు రానురాను ఉత్సాహపూరితులైవచ్చుచున్నందులకు సమితివారెంతయు కృతజ్ఞులు.

ఇట్లు
వైశ్యసేవాసమితి కార్యదర్శి
బచ్చు రామచంద్రయ్యగుప్త.
శికిందాబాదు ౧౩-౬-౩౭

నావిలాల చంద్రశేఖరగుప్త బి.ఏ.



(నావిలాల రాజరాజయ్యగుప్త బి.ఏ. (గూళ్ళు)గారి కుమారులు)

వీరు నిజాంరాష్ట్ర విఖ్యాతాంధ్రవైశ్యులు. వీరివంశీయులెల్లరు, విద్యావంతులై యున్నారు. యీసంవత్సరము ఉస్మానియా విశ్వవిద్యాలయమునందు బి.ఏ. పరీక్షయందుత్తీర్ణులైరి. వీరివయస్సు ౨౧ సంవత్సరము

కురుక్షేత్రము

మైసూరు గుబ్బి శ్రీచెన్నబసవేశ్వరస్వామి సంగీతమండలివారిచే హైదరాబాదు, పుత్లీబావిడీ సమీపమున సుమారు వారమురోజులనుండి "కురుక్షేత్రము లేక భగవద్గీత" అను మహాభారతములోని ఘట్టమును కన్నడభాషలో ప్రదర్శించుచున్నారు. ఈ కొర్యనిర్వాహకవర్గములో సుమారు౧౫౦ మందిగలరు ఈమండలి౧౯౦౫ వ సంవత్సరము అనగా ఇంచుమించు ౩౨ సంవత్సరములక్రింద స్థాపింపబడి రిజిస్టరుపొంది మైసూరు మహారాజగారి పోషకత్వమున నాట్యకళాసేవచేయుచు మంచిసత్కీర్తితో తవస్వర్ణోత్సవమును కనులగాంచినది.

ఇట్లు దినదినాభివృద్ధినొందుచు, డబ్బునెప్పుడు భావముగ నెంచక నాట్యకళను కాపాడుచు, ఎల్లెడల మెప్పువడసి పర్యటనచేయుచున్న మండలి ఇదియొక్కటేయనిన అతిశయోక్తి గాదు. ప్రదర్శనములో వీరుచూపు భావనైపుణ్యము. పాత్రాభినయము సందర్భోచితముగా నలయుపకరణములుఅందుముఖ్యముగా రణరంగమందు నిజమైనఅశ్వ, గజాదులరప్పించుట చూచితీరవలయునేకాని, వ్రాసిన ఊహించుటదుర్లభము. ఇందుగలనీనులలో ప్రత్యేకముగా ఎప్పుడేది ఉచితమో, సమంజసమో, ఆకర్షణీయమో దానిని సమకూర్చియున్నారు. మాచువారికి రంగము గొప్పభవనమేకాని, అమర్చిననాటకరంగముకాదనినవారి నైపుణ్యము తెలపనునసితల చెదను. సామాన్యముగా ఏదైననొక నాటకము ఎక్కువలోఎక్కువ వారమునకు రెండుపర్యాయములు ఎంతగొప్పదిగాయున్నను ప్రదర్శించినను ప్రేక్షకుల నాకర్షింపలేదు. అట్టిచో ఒక్క ప్రదర్శనమువరుసగా ౧౦ దినములు ఒకేపట్టణమందు ప్రదర్శించుచున్నను, ప్రతిరోజును హాలుక్రిక్కిరిసియున్నంతజనము సమావేశమగుట ఈమండలియొక్క ప్రాధాన్యతకు ముఖ్యకారణములు. అభినయమునందును, పాత్రధారణమందును సంగీతమందును ఏమాత్రములోటులేదు. భూమికలెల్లరు బాధ్యతతో సంపూర్ణముగా నెరవేర్చుట, స్త్రీపాత్ర స్త్రీధరించుటయు, పురుషపాత్ర పురుషుడుధరించుటయు ఈమండలికి వన్నెకల్గుటకు మరొకకారణము. మొత్తముపైమాచిన ఆంధ్ర, దక్షిణదేశములకు ఈమండలి ఆదర్శముగ నుండదగినది.

తుంగభద్రా ప్రాజెక్టు నీటిపంపకపు వివాదము

నిజాం ప్రభుత్వమువారి అభిప్రాయము

హైదరాబాదు జూన్ ౧౧—

నిజాం ప్రభుత్వమువారు తుంగభద్రానదీనీటి పంపకము విషయమై మదరాసు మైసూరు రాజ్యప్రభుత్వములవారు చేసుకొనిన సమాధానమును గూర్చి తమకు మదరాసు ప్రభుత్వమువారు వ్రాసిన లేఖకు ప్రత్యుత్తరముగ తమ అభిప్రాయమును స్పష్టపరచి మద్రాసువారు నిజామువారి కోలుకనుండి కడప కర్నూలు కాలువనుండి హైదరాబాదువారు ఎంతనీటిని ఉపయోగపరచుకొనుచున్నారో ఆ తనీటినే ఉపయోగపరచుకొనుటకు సమ్మతించినారని వినుటకుచాల సంతసించుచున్నారు మైసూరు ప్రభుత్వమువారు తమహక్కులను కొన్నిటిని వదలుకొనయెడల అనగా ౧౮౯౨ ఒడంబడిక షరతులను వదలుకొనినయెడల తమకును వారికిని రాజీ కుదురవచ్చును మద్రాసు మైసూరు ప్రభుత్వముల కుజరిగిన సమాధానమునకలు తమకుపంపచేరని ది ఈవివాదము ముగిసినట్లుయెంచబడదు ఏప్రభుత్వమువారుగాని తమహక్కులను ఇతర ప్రభుత్వములవారిహక్కులను భంగపఱచుచు మరియొక ప్రభుత్వమునకు దానముచేయగూడదు మైసూరు ప్రభుత్వమువారు కొన్నిహక్కులను వదలుకొన్నందున మదరాసు ప్రభుత్వమువారికి ఇప్పుడు వారికోరికలు సరిగా యున్నవని తోచవచ్చును కాని హైదరాబాదువారికి మైసూరువారు న్యాయముగ అవసరమై జలమును ఈ ఒడంబడికవల పొందుచున్నారో లేదో తెలిసికొనుటకు హక్కున్నది లేనియెడల హైదరాబాదువారు ముందుఆక్ష్యంతరము పెట్టగలరు

౧౮౯౨ సంవత్సరము డిశంబరు నెల ఒడంబడిక ప్రకారము మైసూరువారు వాడుకొనుజలమునువదలి తక్కినటినీటిని పంపక చేసికొను విషయము మధ్యవర్తులద్వారా పరిష్కరించుకొనవలసినదిగా ఇండియా ప్రభుత్వమువారు తెలియజేసినట్లు తాము అభిప్రాయపడుటలేదు మధ్యవర్తులయెదుట మైసూరువారికి ౧౮౯౨ డిశంబరుసమావేశములో మద్రాసువారిచ్చినంత జలమునుఇచ్చుటకూడదని వాదింతుము

ఇప్పుడున్న సంగతి సందర్భములనుబట్టి ఈ యావత్తువిషయమును ఇండియా ప్రభుత్వమువారుపరిష్కరించిన అందరికిని సమ్మతముకు శ్రేయోదాయకమును

మద్రాసు ప్రభుత్వమువారు తమ యుత్తరములో తెలియజేసినప్రకారము అన్ని పక్షములవారి ఇంజనీర్ల సమావేశమై ఈవిషయము నెత్తిన నీటి కొలతలనుపరిశీలించిన ఏమియులాభము లేదు కాని ఇంజనీర్లుకలసికొని ఎవరుఎంతనీటిని అనుభవించవలెనో నియమించుటకు సహాయపడు సమాచారమును సంపాదించిన బాగుండును

నిజాంరాష్ట్రములో ఆర్య సమాజికుల వర్ణాంతర వివాహశాసనము అవసరము

బ్రిటిషిండియాలోఅది రాజప్రతినిధిగారి అనుజ్ఞ బడసినది

ఆర్యవివాహచట్టము అంగీకరించబడినదనిని సంతోషించని ఆర్యుడుండడు— ఈచట్టములేనిది ఆర్యసమాజిక జీవితమే ప్రమాదమైనదనినిశ్చయముగ చెప్పవచ్చును— ఆర్యులజాతి కేవలము గుణకర్మలపైననే ఆధారపడియున్నది— అయినను ఇట్లుగుణకర్మలనే పాటించి వివాహము చేసినచో వారిసంతానము హక్కు దారులుగాకుండ చేయబడుచున్నది— ఈకారణముచే ఆర్యులగుహిందువులైకను... ఆచరించుచున్నారు— ఈవిషయమును గ్రహించి ఆర్యసమాజముశాస్త్రవేత్తలగు మహా శ్యామ్ జీసేటు ఎం—ఏ—ఎల్ ఎల్—బి గారు [ఆరబెంకిపెషల్ జడ్జి సంయుక్తరాష్ట్ర ఆర్యప్రతినిధి సభ ప్రధాని] గారు దీనికి సంబంధించిన చిత్తుశాసనమునుసిద్ధపరచి అస్సెంబ్లీలో ప్రవేశపెట్టిరి తరువాత శ్రీ భ జన్యబాబు ఘన శ్యామసింగుజీ [అసెంబ్లి మెంబరు] మరియు శ్రీమతి సర్వదేశిక ఆర్యప్రతినిధిసభ [ఢిల్లి] ప్రధానిగార్ల కృషిచే ౧౯౩౭ ఏప్రిలు ౧౪వ తేదినాడు రాజప్రతినిధిగారి అంగీకారముబడసి ఆర్య సమాజవివాహచట్టము" అనుపేర ఏరపడినది ఇక ఆర్యులకష్టములుంగ చెక్కనవచ్చును— ఈచట్టము ఆర్యులైనప్రతిస్త్రీ పురుషుడు ప్రస్తుతము ఆశ్రయించుకొనియున్న జాతిని విడిచి వేరేదైన జాతిగారిని వివాహము చేసుకొనవచ్చును— ఈవివాహము సమంజసమైనదగును మరియు ఆసంతానము ఆస్తికి హక్కుదారులుగను ఎంచబడును— నేటి హిందూధర్మశాస్త్రము ఆర్యసమాజులకు చెందనేరదు—

కావున సుల్తానుబాదు [హైదరాబాదు] ఆర్యసమాజమునకుచెందిన మేము ఈశ్వరునికిని మహాశయ శ్యామ్ జీ శ్రీమాన్ బాబు ఘన శ్యామసింగుజీగార్లకు ధన్యవాదములర్పించుచున్నాము రాజప్రతినిధికి కృతజ్ఞత తెల్పుచున్నాము—మనవిజాంరాష్ట్రమందును ఈచట్టమునమలు చేయించుటకు మన మహాఘన నిజాం ప్రభువుగారు అంగీకరించుటకు ప్రార్థించుచున్నాము—

చందులాల్,

ఆర్యసమాజ ఉపాధ్యక్షుడు

సుల్తానుబజారు హైదరాబాదు

ఉద్యోగ విషయములు

౧౩౪౬ ఫసలి ఖుర్దాదు ౧౦ వ తేదినుండి మండలాధికారియగు నవాబు మాషూఖుయార్ జంగుబహద్దర్ గారు సెలవుపై వెళ్లుటచే ఒక మండలాధికారిగారి స్థానము ఖాళీఅయ్యెను ఆస్థానమునకు హైదరాబాదు తాత్కాలిక మండలాధికారియగు మౌల్వి అమీర్ అలీఖాన్ గారిని పై దినమునుండే ఏర్పాటు చేయబడినది

నవాబు మాషూఖుయార్ జంగుగారి సెలవుకాలములో తాత్కాలికముగ నియమించబడిన మౌల్వి గులాం మొయుద్దీనుఖాన్ గారికి బదులు నగరము మండలాధికారియగు మౌల్వి తురాబ్ అలీగారి సెలవుకాలములో తాత్కాలికముగ పనిచేయుచున్నారు

అదాలతుఖఫీగా మొదటిన్యాయాధికారియగు మౌల్వి మీర్ హాషంఅలీఖాన్ గారి సెలవుచే ఈవిధముగ మార్పులుజరిగినవి —

పైన్యాయస్థానపు రెండవన్యాయాధికారియగు మౌల్వి సయ్యిదుద్దీన్ గారు ఇదేన్యాయస్థానపు మొదటిన్యాయాధికారిగను బీదుజిల్లా న్యాయాధికారియగు మౌల్వి అహమదు మొయుద్దీన్ అన్సారిగారిని రెండవ న్యాయాధికారిగను మోమినాబాదు తంతు న్యాయాధికారియగు మౌల్వి మిర్జా మునీరొద్దీన్ బేగుగారిని బీదుజిల్లా న్యాయాధికారిగను బీదుతాలూకా న్యాయాధికారియగు మౌల్వి నవాబు అహమదు ఖాన్ గారిని మోమినాబాదు రెండవన్యాయాధికారిగను ప్రొబేషనరయగు శ్రీయుత విశాల్ రావుగారిని బీదుతాలూకా న్యాయాధికారిగను ఏర్పరచిరి

వరంగల్లుకాలేజ ప్రధానోపాధ్యాయులగు మౌల్వి అబ్దుల్ జబ్బారుఖాన్ గారి ఉద్యోగకాలపరిమితి తీరిపోయి నందున వారు ఉద్యోగమునుండి విరమించెదరు వీరిస్థానములో చాదర్ఘాటు [హైదరాబాదు] హైస్కూలు ప్రధానోపాధ్యాయులగు మౌల్వి హఫీజుల్లాగారు నియమింపబడుదురు విద్యాశాఖోపాధ్యక్షుడగు మౌల్వి గులాంజబానిగారు చాదర్ఘాటు హైస్కూలునకు మార్చబడుదురు వీరిజీతము రు ౫౦౦—౧౦౦౦ బదులు దీనిని రెండుపదవులుగ (౩౦౦—౫౦౦) చేసెదరు

భువనగిరి తాలూకాధికారియగు మౌల్వి మహీరొద్దీన్ గారు ౧౩౪౬ అమర్దాదు ౧౫ తేదినుండి అమర్దాదుతుదవరకు సెలవుపై పోయిరి అందువీరిస్థానములో లగోనాయకుల మహబూబుగారిని తాత్కాలికముగానియమించిరి

గుల్బర్గా విద్యాశాఖ సహాయాధికారియగు మౌల్వి సయ్యదు మహబూబ్ గారు ౧౩౪౬ ఖుర్దాదు నెలలో ఉద్యోగమును విరమించెదరు.

---

౫ వ పేజి తరువాయి

నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్యాపద్ధతి నవలంబించవలెననియు వయోజనవిద్యకు ప్రోత్సాహ మిచ్చి ఖానగీవిద్యాసంస్థలకు ధనసహాయము చేయవలెననియు ఖానగీవిద్యాసంస్థలకు నడిపించుటకుగల ఆటంకములను తొలగించవలయునని యుచితవిద్యాశాలలకు గ్రాంటుల నిచ్చుటకు ప్రభుత్వమువారు సాయమొనర్చుటయేగాక ఆఖీరుభాసి పరీక్షలు మాతృభాషలలో జరుగవలయునని మహాసభ తీర్మానము చేయదగునని యును మరియు కేవలము పాఠశాలలందే కాక ఇంటర్మీడియేట్ తరగతులందును సెకండరీ విద్యనుకూడ విద్యార్థులకు మాతృభాషలో బోధించుటకై ఏర్పాట్లు చేయవలెననియు ప్రాథమిక పాఠశాలలలో ప్రభుత్వాజ్ఞకు వ్యతిరేకముగా విద్య మాతృభాషలలో నేర్పబడుటలేదో ఆయాపాఠశాలలసంగతిని ప్రభుత్వమువారి దృష్టికి దెచ్చుటకై స్థానికసర్కారు తీర్పురచవలెననియు బాలికలకు ప్రాథమికవిద్యను సెకండరీవిద్యనుకూడ వారలమాతృభాషలలో మాత్రమే నేర్పవలెననియు సాంకేతికవిద్యను పారిశ్రామికవిద్యనుకూడ నేర్పుట కేర్పాట్లుచేయవలెననియు సూచించుచున్నవి.

ఇంకొకతీర్మానము వరంగల్లు జిల్లాలో జనసంఖ్య తగ్గినందుకు కారణములను విచారించి కనుగొనుటకై అధికారులను అనధికారులను సభ్యులుగాగల ఒకకమిటీని ప్రభుత్వమువారు నియమించవలెనని కోరుచున్నది.

పత్రికా సౌకర్యములు

ఇప్పుడములలోనున్న పత్రికల సంబంధములను ప్రభుత్వాని వెనుక బాలకరించునట్లున్నవని అభిప్రాయపడుచు మహాసభవారు ఇతర రాష్ట్రములలోవలెనే పత్రికలకాసనము శాసనముగా చేయవలెనని ప్రభుత్వమువారు కోరిరి.

బహిరంగ సభల సౌకర్యములు

చర్చలను చేసికొనుటకును సాహిత్యవిషయములలోను మత విషయములలోను సాంఘిక విషయములలోను ఆర్థికవిషయములలోను బహిరంగోపన్యాసముల నొసంగుటకును నిర్బంధములు కల్పించుటవల్ల చాలచిక్కులు కలుగుచున్నవిగనుక అనిర్బంధములను తొలగించవలెనని కోరుచు మహాసభవారొక తీర్మానము గావించిరి.

రైతులకష్టముల నివారణము

మహాసభవారు ఇపుడున్న భూమిపన్నును తగ్గించవలెననియు ఇప్పుడు ఉస్మానాబాదు జిల్లా ఔరంగాబాదు జిల్లాలో భూముల అన్యాక్రాంతశాసనము అమలులో నున్నట్లు ఇతర జిల్లాలలో చేయవలెననియు ప్రతి విభాగమునకు వాలెంటీరుల సహాయముతో నియమించి ప్రత్యేకముగా విభాగములు చేయుపద్ధతి నవలంబించదగునని సూచించిరి మరియు వ్యవసాయకులకష్టములను తీర్చు విషయమునుగూర్చి చేయబడిననిబంధనలు చాలలోపభూయిష్ఠములుగనున్నవనియు అందుచే రైతుల క్షేమముతో సమానముగా సాహుకార్ల క్షేమమునుగూడ గమనించుచు క్రొత్తశాసనము చేయదగుననియు సూచించబడినది. అ తేగాక ప్రాచీనమైన గ్రామపంచాయతులను పునరుద్ధరించి ప్రభుత్వమువారు వాటికి ఉదారముగా ధనసహాయము చేయవలెనని కోరబడి మద్రాసు మొదలైనచోటులలోవలెనే గ్రామపంచాయతులకు ఎన్నికలు జరుగవలెనని ఇంకొకసూచన చేయబడెను.

ఆయుర్వేదము

ఆయుర్వేదవిభాగము ప్రజకు ఎక్కువ ఉపయోగకరము కాగలదు గాక చౌకయైనదిగను ఈ రాష్ట్రమంతటను దేశీయవైద్యసంస్థలను ఏర్పాటు చేయవలెననియు ఆయుర్వేద వైద్యశాలలకు వైద్యులకునంతపండి ఈరాష్ట్రమునుండియు లభించుట ఆయుర్వేదములో శిక్షణ సంగుటచే యొక్కయవసరమని ప్రభుత్వమువారికి సూచించు తీర్మానమొకటి ఆమోదించబడెను.

అభాజాల పై నిర్బంధములు

అభాజాలపై నిర్బంధములనువిధించుచు ప్రభుత్వమువారిచే చేయబడిన నిబంధనలవలన వివిధమతములు అభాజాలను భారీయాత్రాయాతములను ప్రోత్సహించుచున్నవని సూచి మతీర్మానము ఆమోదించబడెను.

నిరుద్యోగ సమస్య

సహకార పరపతిసంఘములయందు ప్రజలకు అభిమానముకలుగజేయుటకు తగినఏర్పాట్లు గావించుటకును పరిశ్రమల వృత్తులను హెచ్చించుటకును లోకలుఫండులు లోకల్ బోర్డులు ప్రాయపరిశోధన పనిచేయునట్లు చేయుటకును, పరిశ్రమలకు ప్రభుత్వపక్షమున ధనసహాయమును పొందుటకును మహారాష్ట్ర భాషాభివృద్ధికి తోడ్పడుటకును నిరుద్యోగత్వమును గూర్చి విచారణచేసి దానినితొలగించుటకు మార్గములసూచించుటకై ఒక కమిటీనిఏర్పాటు చేయుటకును సంతలలో ధాన్యమునమ్ముటకై తెచ్చినప్పుడు మక్తేదారులు వసూలుచేయుచున్నపన్నుతొలగించుటకును ప్రభుత్వమువారు కొన్నితీర్మానములచే ప్రార్థించబడిరి.

గ్రామసమస్యలు

మరికొన్ని తీర్మానములలో జాగీర్దారులుఖాల్సాలో భూమిపన్నుల లెక్కను అవలంబించవలెననియు ఇతరములైనపన్నులను తీసివేయవలెననికోర వారి గ్రామములకు రోడ్లను బాగుచేసి పెద్దరోడ్లతో కలిపి గ్రామప్రయాణసౌకర్యము తేర్పరచవలెననియు గ్రామములకు త్రాగుటకు మంచి నీటిసౌకర్యము తేర్పరచవలెననియు ప్రతి తాలూకాలోను అలోపతిడాక్టర్లను నియమించవలెననియు ముల్కీభాషలలో దినిలోగాని వ్రాయబడిన విన్నపములకు పదిరోజులలోపల జవాబిచ్చునట్లు ఏర్పాటు చేయవలెననియు టప్పాలవారు మనియార్డరుఫారములను రిజిస్ట్రీఫారములను మున్నగు వాటిని ఉర్దూలోనేగాక తక్కిన ముల్కీభాషలలో గూడ అచ్చొత్తించవలెననియు రైల్వేవారికి తెలుపవలెననియు ముల్కీభాషలలో వ్రాయబడిన పుస్తకములకు బహుమతులనొసగవలెననియు హరిజనులకును కూలిపనివాండ్రకును ఉపయోగించుటకై రాత్రిపాఠశాలల నేర్పరచవలెననియు భూమిఖామందులు స్వయముగా ఖర్చుపెట్టి త్రవ్వించుకొన్న బావులనుండి నీటిపారకముగల భూములపై ఖుష్కీధారామాత్రమే వసూలు చేయవలెననియు యాత్రలలోను ఉర్సులలోను మద్యవిక్రయమును నిషేధించవలెననియు ప్రభుత్వమువారు కొన్నితీర్మానములచే ప్రార్థించబడిరి. మద్యపాన నిరోధమును వాంఛించుటకై ప్రజలనుకోరు తీర్మానమొకటి చేయబడెను.

కావలెను

కాందూరు (వాడీసమీపమున) లోని ప్రాథమిక పాఠశాలకు (క్రొత్తగా) హిందూ ప్రధానోపాధ్యాయిని కావలెను యోగ్యతనుబట్టి వేతన మీయబడును వయోవృద్ధులగు పురుషులకుగూడ అవకాశ మీయబడును. దరఖాస్తులు వివరములతో

పడ్గకొండ-నరసింహరావు
బాలికల ఉన్నత పాఠశాల
సుల్తాను బజారు హైదరాబాదుకు
వెంటనే పంపవలెను

మదరాసుగవర్నరుగారితో రాజాజీగారి మంతనములు

మదరాసు, జూన్ ౧౧ —

"మదరాసు గవర్నరుగారు ... [illegible] ... ఈ రహస్యాలోచన ... [illegible] ... రాజాజీ ... [illegible]

మధ్యపరగణాల మంత్రివర్గముపై శాసనసభాసభ్యుల విశ్వాసరాహిత్యము

నాగపురము, జూన్ ౧౧ —

[illegible] ... "విశ్వాసరాహిత్య తీర్మానము" ... [illegible] ... సభ్యుల ... [illegible]

మహాత్మాగాంధిగారు

జూను ౧౧ వ తేదీ గాంధిమహాత్ముడు ... [illegible] ... గాంధిగారికి ఆరోగ్యము ... [illegible]

ఇండియాప్రభుత్వపు ఎడ్యుకేషను బ్యూరో పునరుద్ధరణ

సిమ్లా జూన్ ౧౦ —

ఇండియాప్రభుత్వమువారు తిరిగి విద్యావిషయక ఎడ్యుకేషనుబ్యూరోను ఉద్ధరించెదర ని తెలియుచున్నది ... [illegible] ... (౧) విద్యావిషయకమగు గ్రంథములు, పత్రికలుగల గ్రంథాలయము నెలకొల్పుట, (౨) వివిధరాష్ట్రములు విద్యావిషయకమగు సమాచారము సేకరించి అవసరముగు వారికందజేయుట, (౩) అప్పుడప్పుడు విద్యావిషయమగు ప్రకటనలుగావించుట, (౪) ఇండియాలో విద్యాభివృద్ధినిగూర్చి వార్షికనివేదికలు పంచవర్ష నివేదికలు ప్రకటించుట, (౫) రాష్ట్ర విద్యాశాఖాధికారులకు సమాచారము చెప్పుటకెం ... [illegible] ... ఎవరయిన చదువుకొనవచ్చును.

యుగోస్లావియాలో జర్మనీవ్యాపార ప్రాబల్యము

జర్మనీ ... [illegible] ... యుగోస్లావియా ... [illegible]

ఓస్మానియా ప్రభుత్వపు పరిపాలనకు ఎదురుతిరుగుట

[illegible] ... జూన్ ౧౧ —

[illegible] ... హైకోర్టు ... [illegible]

కాంగ్రెసులో అంతర్భాగముగ క్రొత్తపక్షము

[illegible] ... కాంగ్రెసు ... [illegible]

తృతీయ అఖిలభారత బలిజమహాసభ

(మద్రాసు)

[illegible] ... అఖిలభారత బలిజ మహాసభ ... [illegible] ... ఈ సభకు ... [illegible]

కప్పం వెంకటప్పయ్య
అ-భా-బ-మ-కార్యదర్శి

కాంగ్రెసు పతాకము
బందిపోటు దొంగల నుండి రక్షించిన విధము

ఆగ్రాకు సమీపమున మంతసేలో ఠాకూర్ భావర్ సింగుగారి ఇంటిలోనికి కొందరు బందిపోటుదొంగలు జొరబడి అతనినొక స్తంభమునకుగట్టి ద్రవ్యమెక్కడదాచితివో చూపించవలసినదనియు, లేనిచో అతనిని చంపివేసెదమనియు బెదరించిరి. అందుపై ఠాకూర్ గారు తాను కాంగ్రెసు సేవకుడననియు, తనడబ్బంతయు దీనుల సేవలో వినియోగించితిననియు, బందిపోటుదొంగలకిచ్చుటకు తనవద్ద ఏమియుమిగులలేదనియుచెప్పి, తాను చెప్పినది నిజమని నిరూపించుటకై అక్కడనున్న కాంగ్రెసు పతాకమును చూపి, తానుదానిక్రింద మరణించు అదృష్టము లభించుటకు సంతోషించుచున్నానని చెప్పెను- ఆ దొంగలు ఆమాటలువిని హృదయము కరగినవారై, అతనికట్లువిప్పుదీసి వెంటనే ఇల్లువదలి పోయిరి.

నాడియామిల్లులోసమ్మె

కలకత్తా; జూన్ ౧౧:-

సేహాటిభారపూరులోని నాడియాజనపనార మిల్లుకుచెందిన ౧౫౦౦మందిపనివాండ్రునిన్న సమ్మెకట్టిరి- వీరిసమ్మెమూలమున మిల్లుమూసివేయవలసివచ్చెను- నేడుపనివాండ్రు మరలపనిలో చేరిరి-

పశువైద్యమున ఉన్నతవిద్యనేర్పు కళాశాల

విద్నా; జూన్ ౧౧:-

పశువైద్యమున ఉన్నతవిద్యకై ప్రత్యేకముగా ఒకకళాశాల ఏర్పాటుచేయవలెనని మైసూరు "పశువులమహాసభ"లో తమ ఉపన్యాసములోసూచించిరి- ఈకళాశాలను ఇజట్‌నగరులో ఏర్పాటుచేయవలెనని ప్రభుత్వమువారు నిశ్చయించిరి- ఇక్కడఇప్పుడు పశువైద్య పరిశోధనసంస్థగలదు- కళాశాలను ఎప్పటినుండి ప్రారంభించునది ఇంకాతెల్పలేదు- ఇందులకగువ్యయమునకు అంచనా వేయబడియున్నది- దానిని అధికారులు ఆమోదించవలసి యున్నది- అందుచే వచ్చే ఆర్థిక సం॥లో (ఏప్రిలు మొదలు ఏప్రిలువరకు) ఈకళాశాల ప్రారంభోత్సవము జరుగవచ్చునని తలచుచున్నారని ఆంధ్రపత్రిక విశేషరి వ్రాయుచున్నాడు-

శ్రీనగర్ మిల్లులోసమ్మె

అహమదాబాదు: జూన్ ౧౧:-

జీతముల వివాదమును మధ్యవర్తులపరిష్కారమునకు మిల్లుయజమానులు వదలనిరాకరించిరని శ్రీనగర్ మిల్లులోని నేతపనివాండ్రు రమారమి ౮౦౦ మంది నేడు మిల్లులోనే ఉండిసమ్మెకట్టిరి- రాత్రిగూడ పనివాండ్రు మిల్లులోనేయుండిరి- పనివాండ్రబంధువులు మిల్లుదగ్గరకు ఆహారము తీసికొనివచ్చిరి-

సింధురాష్ట్రములో సాంఘికకలహములవిషయమయి జాగ్రత

కరాచీ, జూన్ ౧౨

షికార్పూరులోని మసీదులో తనుల బెట్టబడిన ఖురాను కాగితపుముక్కలు నేడుకన్పించెనని టెలిఫోనుద్వారా సమాచారము తెలిపి పోలీసు సబ్ ఇన్స్పెక్టరు ఆప్రాంతమునకువెళ్లి, అల్లరులుజరుగకుండ కట్టుదిట్టములుచేసెను.

ఒరిస్సాలో కాంగ్రెసేతరపక్షము సమ్మేళనాలోచనలు

కటకం; జూన్ ౧౨:-

ఒరిస్సా అసెంబ్లీయందు కాంగ్రెసేతరపార్టీపక్షములన్నియుకలిసి స్వతంత్రులతోగూడ చేరి ఒకపక్షము పార్టీగాచేయుటకుగూర్చి యేర్పాటులు జరుగుచున్నవి. అన్నిపార్టీల కార్యవిధానములు సిద్ధాంతములు ఆలోచించి, సమిష్టి విధానము తయారుచేయుటకు ఒక ఉపసంఘము నియమింపబడెను. వివిధపార్టీల ప్రతినిధుల సభ కటకములో ౧౭ తేదీనజరుగును.

పోలీసు ఇనస్పెక్టరుఉద్యోగముఊడుట

కాంగ్రా; జూన్ ౧౦ -

ఇదివరకు సాహసపూర్ ఠాణాలోఉన్న పోలీసు సబ్ ఇనస్పెక్టరును పైఅధికారులు ఉద్యోగమునుండి తొలగించిరి. కొంతకాలముక్రిందట ఒక రాజపుత్రయువకుడు ఒకచెట్టుమీదనుండి క్రిందికిపీకను ఉరిపడి వ్రేలాడుచుండెను అతడు ఆత్మహత్యచేసికొని మరణించెనని యీయినస్పెక్టరు నిర్ణయించెను-

ఈలోగా యీమరణించినవాని భార్యను ముగ్గురు బలవంతముచేసి యెత్తుకొనిపోయిరి- తరువాత ఆమె ఒకపోలీసుభటుని వశములోనికి వచ్చెను-

తర్వాత కేసువిచారింపగా యిదిఖూనీయని నిర్ణయించి యిద్దరికి ఉరిశిక్ష, ఒకనికి ద్వీపాంతరశిక్ష విధించిరి- కనుక ఆఇనస్పెక్టరును హత్యను ఆత్మహత్యయని స్థిరపరచినందులకు ఉద్యోగమునుండి తొలగించివేసిరి-

గోలకొండ కవులసంచిక

చందాదారులకు వెల రు ౧-౦-౦
ఇతరులకు „ „ ౨-౪-౦

మొదటిపేజి తరువాయి

ను, గ్రామములో తయారగు పదార్థముల విక్రయసౌకర్యములనుపెంపొందించియు గ్రామసంపదను పెంపొందించు ప్రయత్నములో అగ్నము చేయవలెను- గ్రామోద్ధరణ కార్య విధానమంతయు సాంఘిక విజ్ఞానికాభివృద్ధి ప్రయత్నములకు పూర్వము ఆర్థికాభివృద్ధిని సాధించవలెనను మూలసిద్ధాంతముపై ఆధారపడియున్నది. పారిశుద్ధ్యము, మంచియింటివసతి, విద్య మున్నగువాటికి సంబంధించిన సమస్యలను పరిష్కరించుటకై చేయబడుయత్నములు వీటికవసరమగుఖర్చు భారమును మోయగల శక్తి లేనంతవరకు విఫలములగును, ఒకవేళ ఫలించినను అఫలము క్షణికముగనుండును- ఇప్పటికంటె బాగుగా బ్రతుకవలెననుఅభిలాష గ్రామజనులకు సహజమైనదిగనుండవలెను; దానికై వారలు బలవంతముగ శక్యముగా పనిచేయవలెను. బయటివారలు నిర్బంధము చేసి ఒకజీవిత విధానమును అంటగట్టుటవల్ల ప్రయోజనమేదియు నుండదు.

గ్రామసమస్యల తత్వము

గ్రామజీవనమును దుర్భరముగ చేయునదినిజముగా దారిద్ర్యము, అనగా చాలినంత సంపదను సంపాదించలేకపోవుట, దానితోటి ఋణభారము- ఈదోషమును ఆర్థికముగ పోగొట్టక గ్రామముయొక్క బాహ్యస్వరూపమును బాగుచేయగలమనిగాని అలంచుటగాని, గ్రామజనుల తెలివిని వృద్ధిచేయదలచుటగాని వెఱ్ఱితనము.

తాలూకాసంఘము గ్రామోద్ధరణోద్యమము సాగించుటకై నిర్ణయించబడిన గ్రామమునకు రెండునెలలకొకసారి పోయినప్పుడు తమకార్యక్రమమును గ్రామజనులకు ఆకర్షణీయమగునట్లువివరించవలెను- వారలు నిర్ణయించుకొను కార్యవిధానము గ్రామస్థుల విజ్ఞాన వికాసమును ఆర్థికస్థితిని క్రమక్రమముగ వృద్ధి చేయుటకు తగినదిగ నుండవలెను

ఈకార్యప్రణాళిక విజయ మంతయు జిల్లా తాలూకాలసంఘముల అధ్యక్షులఉత్సాహముపై ఆధారపడియుండును- కనుక గ్రామోద్ధరణకార్యమును ప్రారంభమున ఎవ్యావంతులును, నాగరికులునగు తహసీల్దారుగల తాలూకాలలో ప్రారంభించుటమంచిది- అట్లు చేయుటచే ఆతహసీల్దారులు గ్రామోద్ధరణోద్యమమందు సంపూర్ణశ్రద్ధ వహించి ఇతర ప్రభుత్వశాఖలకు సంబంధించిన తాలూకాఅధికారులకు సరియైనమార్గముచూపించవచ్చును- ఇట్టిగుణములగల తహసీల్దారులను, ఇటువంటిపరిస్థితులుగల తహసీళ్లనునిర్ణయించుభారము తాలూకాదారులపైనుంచును- కానిఒకసారి అట్లునిర్ణయించిన పిమ్మట, తహసీల్దారు నిర్ణీతగ్రామములో నిర్ణీత కార్యవిధానమును అమలుజరుపుటకు తగినఅవకాశమును ఉదారముగానీయుదగును- పరీక్షగా చేసెడి పనులఫలితము నిష్కర్షగా తెలియుటకు ఆపనము ౫ఏండ్లఅవకాశమైననుండవలెను- కాబట్టి అట్లు గ్రామోద్ధరణకునిర్ణయించుకొన్న తాలూకా తహసీల్దారుని ఆయిదేండ్లవరకు మరియొక తాలూకాకు మార్చరాదు.

పనినిజరుపుటకు ఇపుడు కొంతవరకు తహసీళ్లలోను గ్రామములలో సహకారశిక్షణము పొందినతహసీల్దారులును, బడిపంతుళ్లును లభించగలరు- ఇప్పుడు౪౦మంది ఆట్టిశిక్షణపొందిన తహసీల్దారులుగలరు- గతసంవత్సరము ఆట్టి శిక్షణపొందిన బడిపంతుళ్ళు ౨౫మంది గలరు- ఈఉద్యోగులను ఒకచోటినుండి ఇంకొకచోటికిమార్చుటలో కొంచెము జాగ్రత్తవహించుచో ఈగ్రామోద్ధరణప్రణాళికనుఒక్కసారిగాఅన్ని జిల్లాలలోను అర్ధమపక్షము ౨౫ తాలూకాలలోనైనను అమలుపరచుట సాధ్యమగును- శిక్షణపొందిన తహసీల్దారులేగాక ౧౨మందిదుయ్యం తాలూకాదారులు సహకారశిక్షణము పొందియున్నారు- వారలనుకూడ వారలప్రధానకార్యస్థానములుండుతాలూకాలలోతాలూకాసంఘము అధ్యక్షులనుగచేసి, వారలవల్లసహాయముపొందవచ్చును- అట్టిచోట్ల ఏలైనచో దుయ్యంతాలూకాదారును అధ్యక్షునిగను తహసీల్దారును ఉపాధ్యక్షునిగను చేయుట మంచిది-

గోలకొండ గ్రంథాలయం

రుబాయాతె ఉమర్ ఖయాం

[కవి. అజ్జాడ ఆదిభట్ల నారాయణ దాసు గారు. దొరకుస్థలము, కవిగారు, విజయనగరము. పుటలు ౩౦౦. వెల ౨౦ రూపాయలు. ఉత్తమమైన గ్లేజు దళసరి కాగితములు. కాలికో బైండు. గ్రంథకర్తగారిపటమును గ్రంథమందు గలదు. మరియు పండితులకు ప్రత్యేకముగా తగ్గింపుధరలో నిత్తుమని మాకు తెల్పుచున్నారు. సర్ ఎస్, రాధాకిష్ణన్ గారి పీఠికయుగలదు. గ్రంథమందు నాలుగు భాషలలో ముద్రణమైనది. ఉమరుఖయాం రుబాయతులు ఫార్సీ భాషలోని వట్లే ఫార్సీలిపిలోను, ఉమరుఖయామును ఇంగ్లీషు ప్రపంచములో ప్రఖ్యాతికి తెచ్చిన ఫిట్సుజిరాల్డుయొక్క ఇంగ్లీషు తర్జుమాయున్ను, కవిగారి సంస్కృతశ్లోకానువాదమును, తెనుగులో పద్యములున్ను కలవు. సంస్కృతములో శ్లోకములున్ను గీతికయున్ను తెనుగులో పద్యములున్ను పాటలున్ను కలవు.

ఉమర్ ఖయాం ఫార్సీభాషలో షేక్ సాదీ తర్వాత మృదుమధురశైలికిని భావలాలిత్యమునకును ప్రఖ్యాతి గాంచినవాడు. అతడును షేక్ సాదీవలెనే బహుదేశములను తిరిగినట్లున్ను, గొప్ప లోకానుభవము కలిగినవాడుగాను చారిత్రకులు తెలుపుచున్నారు. అతడు డేరాలు కుట్టి బ్రతుకుచుండెడివాడట.

ఉమర్ ఖయాము రుబాయాతులు [అనగా గీతికలు] జగత్ప్రసిద్ధమైపోయినవి, మన తెలుగులో ముగ్గురు నల్గురు అనువదించియున్నారు. కాని అవిసంపూర్ణము కావు. మనకవిగారును పూర్తిగ్రంథమును తర్జుమా చేసినారని చెప్పజాలము, కాని నీనాటివరకు వీరిదే సమగ్రమగు గ్రంథమనజెల్లును. ఉమరుఖయాము వ్రాసిన రుబాయాతు లెన్నో చెప్పశక్యముకాదు. తెనుగు వేమనపద్యములకు శతకమునుండి మొదలుకొని ౪౦౦౦ పద్యములకు వ్యాప్తి యెట్లు కలుగునో ఆవిధముగా ఫార్సీలు ఉమరుఖయాము రుబాయాతులు వందనుండి మొదలుకొని సుమారు ౧౨౦౦ వరకు వ్యాప్తినొందినవి.

మన ఆదిభట్ల నారాయణదాసుగారు అనువదించిన గ్రంథము క్లిష్టమైనదనియే చెప్పవలెను. సామాన్యులకు దురవగాహమే యనవలెను. ఈ గ్రంథమును చదివినపండితులకు కవిగారి చతుర్భాషాపాండిత్యము అందులో సంస్కృతాంధ్రములందలి వారి యపార పాండితీ గరిమ ఆశ్చర్యమును కలిగింపకమానదు. తెనుగునేతయంతయు అచ్చతెనుగులో గలదు. అచ్చతెనుగులో వ్రాసిన ప్రాచీనకవులే నలుగురైదుగురు. అది అంతకష్టసాధ్యమన్నమాట. ఈకాలములో సంస్కృతవ్యామోహము పూర్తిగానశించి సంస్కృతమునకు చచ్చినభాషయన్న ప్రఖ్యాతి మన యనాదరణవలనకలిగినది, అట్టిభావములోను తనమాతృభాషలోవలె అవర్గళధారాపటిమ చూపుట ఆశ్చర్యజనకముగా నున్నది.

ఈగ్రంథములో ఫార్సీరుబాయతుల మూలమును ఇంగ్లీషుఅక్షరములోకూడ ముద్రించియున్నారు.

కవిగారి పాండిత్యప్రభావమును కనుగొనుటకున్ను శైలియొక్క యుదాహరణార్థమున్ను రుబాయాతులలో సుప్రసిద్ధమైన యీక్రింది దానిని ఉదహరించుచున్నాము.

[సంఖ్య ౧౨]Here with a little bread beneath the bough A flask of wine, a book of verse, and thou beside me Singing in the wilderness Oh! wilderness were paradise enow.

సంస్కృతము

ఇతుచ్ఛాయే, కదుష్ణాన్న మభీష్టం మధు పుస్తకం। త్వమ్మత్రయదిగాయంతీ నూనంస్వర్గాయతే హి॥

గీతి

అరుణా నవమపికాంత్యే మహాకవి కృతాని చాటుకావ్యాని। అర్ధగ్రాసమశ్యం ప్రోత్సాహతాం మామకాంత్యనిశ్వసితం। అప్యనవరతమహాంత్వం పరిరభ్య పరిస్వరం వశేవరహాః శతశతకోటి సుధంస్యాత్ ఇదంవం చక్రవర్తినః సౌధాత్॥

తెనుగు

పిచ్చిక టీడచోట్లన్
మచ్చికతో నీవుకొలది పైమరపున నె
లెచ్చినపాటల గుల్కుట
నెచ్చెలి మనకాయ బతుకు నేమెచ్చవగుణ
కోరుకొన్న కెంపు కోపు గంగాళముల్
మాటలల్లువాని తేటవ్రాత
యీవు నేను వేడ్క నెనయగల్గిన సాదు
తోడనీదు కాదు దొరలమేడ.

గ్రంథాంతమందు శబ్దములటీక (Glossary) ఉర్దులిపిలోను దానికి తెనుగు ఇంగ్లీషు సంస్కృతభాషాంతరీకరణమున్ను ఇయ్యబడినది. సుమారు ౧౨౦ పుటలిదే ఆక్రమించుకొన్నది మరియు కవిగారు తెనుగులో వాడిన అచ్చతెనుగు కఠినపదములకు కొన్నింటికి వివరణమువారే గ్రంథాంతమం దిచ్చియున్నారు. మొత్తముపై ఈగ్రంథమును, వాఙ్మయప్రియులును గ్రంథాలయములో ముఖ్యముగా నిజాంసర్కారువారున్ను తప్పకుండాకొని గ్రంథకర్తగారి యీపరిశ్రమను ప్రోత్సహింతురని నమ్ముచున్నాము.

—

౧౨ వ పేజి తరువాయి

శిఫారసుప్రకారము వినియోగించుటకు బ్రిటిషు ప్రభుత్వమువారు ఇష్టపడుటలేదు. ఈప్రత్యేకాధికారములు మంత్రుల అధికారములకు కత్తెరలవలెనున్నవి. ఈప్రత్యేకాధికారములలో మూడుభాగములున్నవి. ఒకటి అల్పసంఖ్యాకులహక్కులరక్షణ, రెండవది ప్రభుత్వోద్యోగులహక్కులరక్షణ, మూడవది ప్రజాశాంతికి ప్రబలమైభంగము కలుగునన్భయము. ఇందు ప్రభుత్వోద్యోగుల హక్కులరక్షణను చూడుడు. ఈ విషయములో గవర్నర్లకు ప్రత్యేకాధికారము ఉండుటవల్ల ఏప్రభుత్వోద్యోగికాని మంత్రులు చెప్పినమాటకు వ్యతిరేకము గావచ్చి దానికి శిక్షవిధించబడినపుడు గవర్నరుతో చెప్పుకొనితప్పించుకొనుటకు అవకాశమేర్పడుచున్నది. ముఖ్యముగ జిల్లాకలెక్టరులుగనుండు ఐ.సి.యస్. అధికారులు, కాంగ్రెసువారు మంత్రిపదవులలోనున్నపుడు ఇట్టివి తటస్థించకమానవు. ప్రభుత్వాధికారులహక్కులను జరుగుఅన్యాయములను మంత్రులు రక్షించనివారును, గవర్నర్లురక్షించువారునా? కావలసినచో న్యాయస్థానములలో న్యాయము బడయుటకు ఏర్పాటుచేయవచ్చును, అంతేగాక గవర్నర్లకు ప్రత్యేకాధికారములు అనవసరము, పరిపాలనకు ఉపద్రవకరము.

అల్పసంఖ్యాకుల హక్కులరక్షణ సాకుతో గవర్నర్లు పలుమారులు మంత్రుల స్వాతంత్ర్యమునకు అడ్డుతగులుచుండవచ్చును. రాజ్యశాంతికి గొప్పఉపద్రవము కలిగినపుడుకూడ గవర్నరుదే తుదిమాటయట. అప్పుడు మనమంత్రులు పనికిరాకుండాపోరు! బ్రిటిషు ప్రభుత్వమువారి ఉద్దేశ్యము మంత్రులు రాజ్యప్రశాంతికి గొప్ప ఉపద్రవములు తెచ్చి సంతోషించువారని కాబోలు. కాంగ్రెసువారలు రాజ్యశాంతికి ఉపద్రవముకలిగించుటయే ముఖ్యమనుకొనిన మంత్రి పదవులనుస్వీకరించి పరిపాలన చేయుటకు ఏలవచ్చెదరు? రాజ్యశాంతికి ఎప్పుడైనను ఉపద్రవముకలిగించునని అనుమానించదగు మూలకారణములైన దేశదారిద్రమును తొలగించుటకేగదా వారు ప్రయత్నించుచున్నది. కాబట్టి ఈప్రత్యేకాధికారముగూడ గవర్నర్లు చీటికి మాటికి మంత్రులపనులలో ఆటంకములు కల్గించుటకే ఉద్దేశింపబడినది,

ఇన్నికత్తెరలమధ్య పరిపాలన చేయు మమంత్రులు జనులకేమిక్షేమము చేయగలరు? వారలప్రతినిధుల కెట్లు బాధ్యతవహించగలరు. ఇది కాంగ్రెసువారివాదన. కనుకనే ఇట్లు గవర్నరుమంత్రులకు అడ్డుతగులుటకు చీటికి మాటికి అవకాశమిచ్చుకత్తెరలను ఉపయోగించక దూరముగనుంచెదమని గవర్నర్లు వాగ్దానములిచ్చువంతవరకు కాంగ్రెసువారు మంత్రిపదవులను స్వీకరించదలచలేదు.

—

The best medium for reaching 7 million Andhras of the State Advertise in Golconda Patrika

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the leading Telugu Newspaper of H E H The Nizam's Dominions

వర్తకులకు
నైజాంరాష్ట్రమందు ఎనిమిది జిల్లాలలోని ఆంధ్రులలో మీ వర్తకవృద్ధికి సాధనము గోలకొండ పత్రికలో ప్రకటనము

Vol. 12. | Thursday 17—6—1937 | No. 12

గాంధిమహాత్ముని మరియొక ప్రాణాన్తకఉపవాస సూచన

గాంధిగారి క్రొత్తసూచన

గాంధిమహాత్మునితో టైమ్సుఆఫుఇండియా పత్రికయొక్క విలేఖరి ఈజూనునెల ౧౨ వ తేదినాడు టిథలుకుపోయి ప్రత్యేకముగ రాజ్యాంగప్రతిష్టంభన విషయమై మాట్లాడినపుడు, మహాత్ముడు గవర్నర్లకును కాంగ్రెసుమంత్రులకును మధ్యన భేదాభిప్రాయము వచ్చినచో గవర్నర్లు మంత్రులను బర్తరఫుచేయ పనిలేదు కాని బలవంతముగా రాజీనామా పెట్టించెదమనిమాటఇచ్చినచాలును అని కాంగ్రెసు ఇంకొక మెట్టుక్రిందికిదించినారు. రాజగోపాలాచారిగారు టిథలుకుపోయి మే ౩౦వ తేదికిని జూను ౨వ తేదికిని మధ్య మహాత్మునితో మాట్లాడినతర్వాత ఈప్రకటన చేయబడెను. రాజగోపాలాచారిని మీరూ వియ్యంకులు ఏమిరహస్యము మాట్లాడుకొనినారయ్యా అని పత్రికలవిలేఖరులడుగ, ఆచారిగారు భగవద్గీతనుగురించియు, ఉపనిషత్తులను గురించియు మాట్లాడుకొన్నది ఏదోచెప్పి రాజకీయరహస్యమును బైటపెట్టుటకు నిరాకరించిరి. కానిచూడగా రహస్యములో నొకభాగము టైమ్సుఆఫుఇండియా విలేఖరికి చెప్పినమాటగానున్నది. టైమ్సువిలేఖరితో చెప్పుచు మహాత్ముడు తనఉద్దేశ్యమంతయు గవర్నర్లు కాంగ్రెసుమంత్రుల కార్యప్రణాళికల కంగీకరించక భేదాభిప్రాయముగలిగినపుడు కాంగ్రెసుమంత్రులను బర్తరఫుచేయుటకుముందు ౫౦ సారులు ఆలోచించుకొనునట్లు చేయుటయేనని చెప్పిరి. ఇంకను కొన్నిప్రశ్నలకు సమాధానమిచ్చుచు, ఇంతను బ్రిటిషువారికి కాంగ్రెసువారలు మంత్రిపదవులనందుట ఇష్టమో కాదో తెలిసికొనుటకు తాను ఈవిధముగపట్టును అంతకంతకు తగ్గించుచుంటిననెను సంఖ్యాబలముగల కాంగ్రెసుపక్షపువారిని మంత్రిపదవులు చేపట్టనీకలేనిపరిస్థితులిట్లే మరికొంతకాలము సాగుచున్నచో రాజ్యాంగము సక్రమముగా సాగక బ్రిటిషువారికిని భారతీయులకును ద్వేషము హెచ్చిపోవుననియు, తాను ఆద్వేషము రాకుండ నిరాకరించుచున్నను ప్రాణత్యాగముకూడ చేసెదననియు మహాత్ముడు చెప్పెను.

గాంధిగారిసూచనకు రాజకీయవ్యాఖ్యలు

మహాత్ముని ప్రకటనవల్ల కాంగ్రెసుపట్టు ఇంకొకమెట్టుక్రిందికి దిగినట్లు దేశమంతటను తలచబడుచున్నది. కాని తాత్కాలికమంత్రివర్గముల అధిపతులుకొందరు (ఉదాహరణార్థము జూను ౩ వాడు పాట్నాలో బీహారుప్రధానమంత్రి నవాబుగారు అంతేచెప్పిరి) బర్తరఫునకును బలవంతపు రాజీనామాకును భేదమేమియు లేదనియు అందువలన మహాత్ముని క్రొత్తసూచనచే మార్పేమియు లేదనియు సూటిబైటపెట్టుచున్నారు.

జెట్లండుగారి క్రొత్తప్రకటన

ఈక్రొత్తప్రకటనను గూర్చి పార్లమెంటులో కొందరు సభ్యులు ప్రశ్నించగా జెట్లండుగారు నూతన భారతరాజ్యాంగములో మంత్రుల బర్తరఫును గూర్చి కొంతవ్యాఖ్యానము

భారతదేశ రాజకీయ ప్రతిష్టంభనము

చేసిరి. గవర్నరుకును, మంత్రులకును పొత్తుకుదరని భేదాభిప్రాయము వచ్చినపుడు గవర్నరు నిర్బంధముగా మంత్రులను బర్తరఫుచేయవలెనని గాని వారలచే బలవంతపు రాజీనామాలిప్పింపజేయవలెనని గాని శాసనములో లేదనియు, అట్లు లేకుండుటలో అభిప్రాయము గవర్నరు తన ప్రత్యేకబాధ్యతగల విషయములలో మంత్రులతోటి భేదాభిప్రాయము వచ్చినపుడు తనయిష్టము వచ్చినట్లు చేసికొన్నను మంత్రులు తమపదవులను వదలకుండ ఉండదలచినచో అట్లుండనిచ్చుటకు అవకాశము కల్పించుటయేననియు చెప్పిరి. దీనివిషయమై ఇంకను చెప్పుచు బీహారు గవర్నరుగారు జెట్లెండుగారి ప్రకటనతర్వాత ఒకరోజు ఉత్తభేదాభిప్రాయ కారణముచే బర్తరఫుచేయుటయో లేదా బలవంతపురాజీనామానిప్పించుటయో—ఇటువంటి తీవ్రచర్యగైకొనుట బాగుండదనిరి.

గాంధిగారిప్రకటనలోని మూరరహస్యము

గాంధిగారిప్రకటన కాంగ్రెసుపక్షీయులు మంత్రిపదవులను స్వీకరించువిషయములో ఏమి క్రొత్తపరిష్కారము నొసగినదని ఈవిధముగ అందరును ఆలోచించుచుండు, డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు, గాంధిగారిప్రకటనలో ఆయంశము అంతముఖ్యముగాదనియు, అసలు ఆప్రకటన తుదనుండు ప్రాణత్యాగమునుగూర్చినవిషయమే ముఖ్యమనియు, గాంధిగారు కాంగ్రెసుకేమి దొరకుచున్నది అనుదానిని ప్రధానముగజూడక బ్రిటిషుప్రభుత్వమువారు ఏమియిచ్చుచున్నారు, ఎట్టిమనస్సుతో నిచ్చుచున్నారు—అనుదానినే ప్రధానముగ నెంచుచున్నారనియు ఆట్టిసద్భావమునకు ప్రస్తుతపరిస్థితులాటంకములనియు, ఈపరిస్థితులను మార్చుటకు బ్రిటిషుప్రభుత్వమువారు ఇష్టపడుటలేనందువలన, త్వరలో గాంధిగారు ప్రాణత్యాగము చేయు రోజులు రాకతప్పదనియు, ఆప్రాణత్యాగము ప్రాయోపవేశముచే జరుగుననియు, దేశీయులు ఈవిషాదసూచనను గమనించక గాంధిమహాత్ముని వచనము నూతనరాజ్యాంగ సమస్యకు ఏమి క్రొత్తపరిష్కారము చేయుచున్నదని మాత్రమే ఆలోచించుట విచారకరమనియు హెచ్చరికచేయుచున్నారు. (మచిలీపట్టణమునుండి ఈప్రకటన చేయబడినది).

తనఅభిప్రాయమును సమర్థించుకొనుచు డాక్టరు పట్టాభిగారు గాంధిమహాత్ముడు రెండవ గుండ్రబల్లమహాసభలో తానుకోనవరకు నిమ్నజాతులకు ప్రత్యేకనియోజకవర్గము లేర్పరచుటను ప్రతిఘటించెదనని చెప్పినపుడు ఎవరును ఆమాటలలోనున్న విషాదసూచనను గుర్తింపలేకపోయిరనియు, తర్వాత బొంబాయిలో అజాద్ మైదానమందు జరిగినసభలో నుపన్యసించుచుగా గూడ గాంధిగారిదేమాట చెప్పియుండిరనియు పట్టాభిగారు జ్ఞాపకము చేయుచున్నారు.

సి. రాజగోపాలాచారిగారుకూడ జూను ౮ వతేదినాడు మదరాసులో అసోసియేటెడుప్రెస్సు విలేఖరితో మాట్లాడుచు ఇదేఅభిప్రాయము వెల్లడించియున్నారు. గాంధిమహాత్ముడు ఆపేక్షించుచున్నది ఏదోయొకవిధముగ బ్రిటిషుప్రభుత్వమునుండి కాంగ్రెసువారు అధికారమును ఊడగుంజుకొనుటకాదనియు, అధికారము భారతీయులకీయబడిన తర్వాతగూడ బ్రిటిషువారికిని భారతీయులకును మధ్య ప్రేమానురాగబంధములుండవలయునని మహాత్ముడు కోరుచున్నాడనియు చెప్పిరి. ఇక ఇప్పుడు ఏర్పడియున్న ప్రతిష్టంభనముచే రెండుదేశములమధ్య ఏర్పడు ద్వేషభావము నాపుటకై ప్రాణములనుకూడ వదలెదనను గాంధిగారివచనమునుగూర్చి అభిప్రాయమిచ్చుచు రాజగోపాలాచారిగారు "గాంధిమహాత్ముడు సామాన్యముగా ఆట్టిఉద్రేకపూరితమైనమాటచెప్పడు" అనిఅనిరి.

బ్రిటిషుప్రభుత్వమునకు హెచ్చరికలు

ఈగాంధిగారి క్రొత్తప్రకటనను చూచినతర్వాత బ్రిటిషుప్రభుత్వమువారు కాంగ్రెసుపక్షీయులను మంత్రివర్గముల నేర్పరచుటకై పిలుచుటకు ఎట్టిఆటంకములును ఉండరాదని ఇంతకాలము నోరుమూసికొనియుండిన కిషన్ నాయర్ గారు జూను ౧౦ వ తేదినాడు ఒకప్రకటనచేసిరి. గవర్నరు కాంగ్రెసునాయకులు కోరినవాగ్దానములిచ్చుటకు నూతనరాజ్యాంగశాసనములో ఎట్టిఆటంకముగాని లేదుఅని అభిప్రాయమిచ్చిరి. సర్ కూర్మా వెంకటరెడ్డినాయుడుగారు మదరాసుప్రభుత్వపు లామెంబరు (న్యాయశాఖమంత్రి)గ నుండుటకుపూర్వము కిషన్ నాయరుగారే లామెంబరుగనుండిరిగనుక వారిఅభిప్రాయము విలువగలది. జూను ౯వ తేదినాడో ౧౦వ తేదినాడో లండనులోని మాంచస్టరు నుపత్రిక సంపాదకీయములో "కాంగ్రెసునాయకులను గవర్నరులుమరల ఆహ్వానించి పరిపాలన నిర్వహింపవలెనని అడుగుటకు సమయమిపుడు ఆసన్నమైనది........గవర్నరులకును కాంగ్రెసునాయకులకును ఈపాటి జరుగబోవు సంభాషణలు సఫలములగునని తలంచుటకుఅనేకములైన అవకాశములు ఏర్పడినవి" అని సూచించినది. కాని ఈసూచనను వినువారెవరు? బ్రిటిషుప్రభుత్వమువారు వారలఅభిప్రాయమును మార్చుకొనదలచనట్లు జెట్లెండుగారు పలుమారులు స్పష్టము చేయుచున్నారు. కాంగ్రెసుపక్షమున గాంధిమహాత్ముడు ఎన్ని క్రొత్తసూచనలనుచేసినను అవన్నియు స్వరూపభేదములేగాని వస్తుభేదములుగావు, శబ్దభేదములేగాని అర్థభేదములేదు, ఇట్లుకాంగ్రెసువారి సిసియుకూడలేడు.

వైస్రాయిగారి మూకీభావము—
చిత్రవిచిత్ర వదంతులు

వైస్రాయి లిన్లిత్‌గోగారుమాత్రము కొంచెము కాంగ్రెసువారిని సంతృప్తిపరచుటకు ఆత్రముగనున్నట్లు దూఢిగాని కొన్నివదంతులున్నవి. కాంగ్రెసు అధ్యక్షునితోనో, గాంధిమహాత్మునితోనో విషయమంతయు సమగ్రముగమాట్లాడి పరిష్కరించుటకు కుతూహలపడుచున్నట్లును, దానికి బ్రిటిషుప్రభుత్వమువారు ఆటంకముగనున్నటులను ఒకవదంతిమీద ఆధారపడినవార్త ౪౦ రోజులక్రింద అనేకపత్రికలలో ప్రకటింపబడియుండెను. ఇపుడుమరల సిమ్లాలో ఇట్టివదంతియే. అనగా వైస్రాయిగారు కాంగ్రెసువారిని సంతృప్తిపరచ దలచుచున్నట్లు వదంతి అధికముగా వ్యాపించియున్నట్లు అక్కడికిపోయివచ్చినవారలు చెప్పుచున్నారు. కాని వైస్రాయిగారి కార్యనిర్వాహకవర్గములో కొందరు వైస్రాయిగారి ఈతత్వమునకు ప్రతికూలురుగనున్నట్లును, వైస్రాయిగారు పట్టుబట్టి కాంగ్రెసునాయకులనుపిలిచి రాజీసంభాషణలు చేయుచో తాము రాజీనామాల నిచ్చెదమనివారలు బెదరించుచున్నట్లును రెండుమూడురోజులక్రిందనే ఒకవార్తవచ్చినది.

ఈవదంతులలో యెంతనిజమున్నదోగాని, వైస్రాయిగారి వైఖరిలో ఒకచిత్రము చాలగమనించదగియున్నది. కాంగ్రెసువారికిని గవర్నర్లకును రాజ్యాంగవిషయమై ప్రతిష్టంభనమేర్పడి రెండుసెలలు దాటినవి. ఈలోగా వైస్రాయిగారు పశువులనుగురించిన మహాసభ వ్యవసాయసంబంధమైనసభ—ఇట్టివాటిలో తప్ప రాజ్యాంగమునుగూర్చి పల్లెత్తి ఒక్కమాటయైనగూడ చెప్పలేదు. ఎంతసేపుగూడ లండనులో జెట్లండు బట్లరు, భారతదేశములో వివిధరాష్ట్రముల గవర్నర్లుదప్ప బ్రిటిషుప్రభుత్వ పక్షమున వైస్రాయిగారు నోరెత్తలేదు. దీనినిబట్టిచూడ వైస్రాయిగారికి బ్రిటిషుప్రభుత్వముతో భేదాభిప్రాయమేర్పడినదా ఏమాయను అనుమానమునకు అవకాశము కలుగుచున్నది. లేక మనమునోళ్ళుత్తిచేయునదేమి, మనజీతమువనకు వచ్చుచున్నది, జెట్లండుగారి అభిప్రాయమునే మనముమరల చెప్పి ఎందుకులేనిపోని విమర్శలకు గురికావలెను—అని వైస్రాయిగారు తలంచుచున్నారా? రెండవపక్షమైనచో, గవర్నర్లుమాత్రము ఊరకుండి విమర్శలకు గురికాని లాభముపొందరాదాఅను ప్రశ్న రావచ్చును. కాని కాంగ్రెసునాయకులు కోరినషరతులను నిరాకరించుటకు నేరుగా జవాబుచెప్పవలసినవారలు రాష్ట్రముల గవర్నర్లుగారి, వైస్రాయిగారుకాదు అనుఅభిప్రాయము ఉండవచ్చునేమో?

ఈ రహస్యమేమైనను, కాంగ్రెసువారలు మంత్రివర్గపదవులను నిరాకరించుటచే ఏర్పడినవాద ప్రతివాదములలో తేలుచున్నదేమనగా గవర్నరులకొసగబడిన ప్రత్యేకాధికారములలో వాటిని ఒక్క అణుమాత్రమైనను ప్రజాప్రతినిధులకు బాధ్యతవహించు మంత్రివర్గముయొక్క—

౧౧ వ పేజి చూడుడు

Printed and Published by G, Ramakrishna Reddy at the Golkonda PowerPress Hyderabad. Editor K. Balakrishna Reddy.